ఈనాడు
భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 14 ఆగస్టు 2017 | 16 పేజీలు



చెరువు పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ

'మిషన్ కాకతీయ'పై ప్రత్యేక శ్రద్ధ చూపిన కలెక్టర్‌కు గుర్తింపు

'ఎక్స్‌లెన్స్- 2017' అవార్డు ప్రకటించిన ప్రభుత్వం

రాజీవ్‌కు పురస్కారం

కొత్తగూడెం కలెక్టరేట్, న్యూస్‌టుడే

కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మిషన్ కాకతీయ' పథకంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన జిల్లా పాలనాధికారి రాజీవ్‌గాంధీకి తగిన గుర్తింపు లభించింది. చెరువుల 'మరమ్మతులు-పునరుద్ధరణ' చేపట్టి రైతులకు సాగునీటిని అందించడంలో చురుకైన పాత్ర పోషించినందుకు ప్రభుత్వం ఆయన్ని 'ఎక్స్‌లెన్స్ అవార్డు - 2017'కు ఎంపిక చేసింది. ఎప్పటికప్పుడు అధికారులను సమన్వయం చేసుకొంటూ చెరువులను పునరుద్ధరింపజేయడంలో ఆయన రాష్ట్రంలోని మిగతా జిల్లాల కన్నా ముందంజలో ఉన్నారు.

అయిదు వేల ఎకరాలు, ఆపై ఆయకట్టు ఉన్న చిన్న, మధ్యతరహా నీటిపారుదల వనరుల అభివృద్ధిలో రాజీవ్‌గాంధీ చొరవ తీసుకొన్నారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని సాగునీటి ప్రాజెక్టు ద్వారా 10 వేల ఎకరాలకు సాగునీటిని అందించే పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయించారు. వీటితోపాటు జిల్లాలోని 2 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే శ్రీసీతారామ ప్రాజెక్టుపై కూడా ప్రత్యేక దృష్టి

మిగతా 2వ పేజీలో

బాబోయ్ దొంగలు

వరుస చోరీలతో ఉలిక్కిపడిన వైరా

నాలుగిళ్లల్లో రూ. 41 లక్షల సొత్తు చోరీ

వైరా, న్యూస్‌టుడే

తెల్లారేసరికి తాళం వేసిన ఇళ్లల్లో రూ.41 లక్షల విలువైన సొత్తును దోపిడీ చేసిన ఉదంతం ఖమ్మం జిల్లా వైరాలో సంచలనం రేపింది. పక్కా వ్యూహంతో చాకచక్యంగా ఇళ్లల్లోకి ప్రవేశించడం, వేలిముద్రలు లభించకుండా జాగ్రత్తపడటం, రోల్డ్ గోల్డ్‌ను వదిలేసి మరీ అసలైన బంగారు ఆభరణాలనే దోచుకెళ్లిన వైనం పోలీసులనే నివ్వెరపోయేలా చేసింది. అర్ధ రాత్రి మూడు గంటల వ్యవధిలో.. వరుసగా నాలుగిళ్లల్లో దుండగులు చోరీకి తెగబడిన వైనం ఆదివారం ఉదయం వైరాలో వెలుగుజూసింది.

ఆదివారం ఉదయం వైరాలో వరుస చోరీల ఘటన దావానలంలా వ్యాపించింది. నాలుగిళ్లల్లో వరుస చోరీలు జరిగాయని.. రూ.లక్షల్లో సొత్తు అపహరించారని తెలియడం తీవ్ర చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే.. గాంధీచౌక్‌లో మిట్టపల్లి నాగేశ్వరరావు(నాగి) నివాసం ఉంటున్నారు. శనివారం రాత్రి సూర్యాపేట జిల్లా కోదాడలో తన మేనల్లుడి వివాహ వేడుక ఉండటంతో సాయంత్రం 4.30 గంటలకు ఇంటికి తాళం వేసి బంధుమిత్రులతో కలిసి కుటుంబ సమేతంగా బయల్దేరి వెళ్లారు. ఇంటి చుట్టూ రక్షణ గోడ, ఇనుప కంచె

మిగతా 2లో



సుందరయ్యనగర్‌లో చోరీ జరిగిన ఇళ్ల వద్ద గుమికూడిన జనం







బాబోయ్ దొంగలు


రోదిస్తున్న బాధితుడు నాగేశ్వరరావు


పోలీసు జాగిలాలతో విచారణ

(మొదటిపేజీ తరువాయి) ఉన్నాయి. శుభకార్యం అనంతరం అర్ధరాత్రి 2.30 గంటలకు కోదాడ నుంచి ఇంటికి వచ్చి చూసిన నాగేశ్వరరావు దంపతులు కంగు తిన్నారు. ఇనుప కంచె (గ్రిల్స్) తాళం తెరిచి ఉండటంతో హడావుడిగా లోపలకు వెళ్లి చూశారు. దక్షిణం వైపున్న ఇనుప గ్రిల్స్, ఆపై తలుపు తాళంను తెరిచి దొంగలు లోపలకు వచ్చినట్లు ఆనవాళ్లున్నాయి. లోపల కప్ బోర్డులోని బీరువా కూడా తెరిచి ఉంది. అందులో దాచి ఉంచిన రూ.15 లక్షల నగదు, సుమారు రూ.15 లక్షల విలువైన 520 గ్రాముల పలు బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే సమాచారం అందుకున్న ఎస్సై ఆంజనేయులు తెల్లవారుజామునే వచ్చి విచారణ చేశారు. మేనల్లుడి పెళ్లి నేపథ్యం, వ్యక్తిగత కారణాలతో బ్యాంకు నుంచి తెచ్చిన నగదు, ఇతరుల నుంచి అప్పుగా తీసుకున్న డబ్బు చోరీకి గురవడంతో ఆ వివరాలను బాధితుడు సవివరంగా వెల్లడించారు.

★ సుందరయ్యనగర్లో లగడపాటి ప్రభాకర్కు సొంతిల్లు ఉంది. మిర్యాలగూడలో జరిగిన శుభకార్యం నిమిత్తం శనివారం సాయంత్రమే ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఆదివారం తెల్లవారుజామున ఐదు గంటలకు ఇంటికి వచ్చి చూసే సరికి తాళం పగలగొట్టి తలుపు కొద్దిగా తెరిచి ఉంది. దీంతో హడావుడిగా వెళ్లిచూసే సరికి రెండోగదిలో ఉన్న ఇనుప బీరువా తాళం తెరిచి ఉన్నట్లు గుర్తించారు. చిల్లర, వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. ముందు గదిలోని కప్ బోర్డులో దుప్పట్ల మధ్య దాచి ఉంచిన రూ.8 లక్షల విలువైన బంగారు వస్తువులు చోరులకు చిక్కకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ప్రభాకర్ ఇంట్లోనే పక్క పోర్షన్లో తల్లాడలోని శ్రీరామ కోల్డ్స్టోరేజీలో మేనేజర్గా పనిచేసే వెలగ నాగేశ్వరరావు అద్దెకు ఉంటున్నారు. ఆయన ఇంట్లోనూ చోరీ జరిగినట్లు గుర్తించిన ప్రభాకర్ వెంటనే ఫోన్ చేసి చెప్పారు. నాగేశ్వరరావు శనివారం సాయంత్రం ఖమ్మంలో జరిగిన తన బంధువుల ఇంట వివాహ వేడుకకు వెళ్లారు. వర్షం కారణంగా రాత్రి అక్కడే ఆగిపోయారు. చోరీ జరిగినట్లు తెలుసుకొని హుటాహుటిన వైరా వచ్చిన నాగేశ్వరరావు, బీరువాలో దాచిన కోల్డ్ స్టోరేజీకి చెందిన రూ.9 లక్షల నగదు అపహరించారంటూ బోరుమన్నారు.

★ సుందరయ్యనగర్లో ప్రభాకర్ ఇంటి ఎదురుగా ఉంటున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు నున్నా శ్రీనివాసరావు దంపతులు శనివారం హైదారాబాద్ వెళ్లారు. అక్కడ చదువుకుంటున్న కుమారునికి జ్వరం వచ్చినట్లు సమాచారం అందడంతో ఉదయమే దంపతులిద్దరూ బయల్దేరి వెళ్లారు. ఈ ఇంటి తాళం కూడా పగలగొట్టి ఉండటంతో స్థానికులు సమాచారం అందించడంతో వారు హుటాహుటిన తిరిగొచ్చారు. లోపల బీరువాలోని వస్తువులు చెల్లాచెదురుగా పడిఉన్నాయి. బీరువాలో ఉన్న రూ.2 లక్షల విలువైన బంగారు గాజులు, గొలుసుతోపాటు రూ.10 వేల నగదు దుండగులు అపహరించారు. వీరింట్లో రోల్డ్గోల్డ్ వస్తువులు అధికంగా ఉన్నా.. వాటిని ముట్టుకోకుండానే కిందపడేయడం గమనార్హం. సమాచారం అందుకున్న ఏసీపీ శ్రీధర్రెడ్డి, సీఐ మల్లయ్యస్వామి, ఎస్సై ఆంజనేయు స్సిబందితో వచ్చి ఇళ్లల్లో జరిగిన దొంగతనాల తీరును పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్టీం బృందం ఆధారాలను సేకరించింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వైరాలో రాత్రివేళల్లో పెట్రోలింగ్ వ్యవస్థ బలహీనంగా ఉండడంతో దుండగులు రెచ్చిపోయారని స్థానికులు విమర్శించారు.

బిహార్ ముఠా పనేనా?.. వైరాలో జరిగిన దొంగతనాలపై పోలీసులు శూలశోధన చేపడుతున్నారు. బిహార్కు చెందిన వ్యక్తుల పనేనా అన్న కోణంలోనూ పోలీసులు విచారణ చేస్తున్నారు. రెండ్రోజుల నుంచి వైరాలో ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ప్లాస్టిక్ వస్తువులు విక్రయిస్తున్న అంశంపై దృష్టి సారించారు. స్థానికంగా ప్రధాన రహదారిలో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. దొంగతనం జరిగిన బజార్లలో ఓ ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వెళ్లడం.. ఆ వాహనానికి నంబర్ ప్లేట్ కనిపించకుండా గుడ్డ కట్టడంపై ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం కూడా అందించారు. దీనిపైనా విచారణ చేస్తున్నారు. పోలీసు జాగిలాలు కూడా దొంగతనం జరిగిన ఇళ్లనుంచి బస్టాండ్ వరకు వచ్చే మార్గంను చూపించినట్లు సిబ్బంది చెబుతున్నారు. దొంగతనం జరిగిన ఇళ్ల వద్ద వేలిముద్రలు లేకుండా దొంగలు జాగ్రత్తలు తీసుకున్నారని గ్లౌజు వేసుకున్నారని పేర్కొంటున్నారు.

ఎంపీ పొంగులేటి పరామర్శ

వైరాలో వరుస చోరీలు కలకలం రేపడంతో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చి బాధితులను పరామర్శించారు. అక్కడ్నుంచి పోలీస్ కమిషనర్ తఫ్సీర్ ఇక్బాల్తో ఫోన్లో మాట్లాడారు. బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, పరిశోధన వేగవంతంగా జరపాలని సూచించారు. సాయంత్రం ఎమ్మెల్యే బాణోత్ మదన్లాల్ బాధితులను పరామర్శించారు. సత్వర విచారణ చేయాలని స్థానిక అధికారులకు సూచించారు.

తెరపై ఈనాడు

దుర్గా: ఫిదా పరమేశ్వరీ: లై
పూర్ణ: జయ జానకి నాయక
విశ్వరూప: నక్షత్రం
మహేశ్వరీ: నేనే రాజు నేనే మంత్రి

పాల్వంచలో..

వెంకటేశ్వర: జయ జానకి నాయక
వేణుగోపాల్: నేనే రాజు నేనే మంత్రి
శాంతి: లై

బ్రాయిలర్ ధరలు

(కిలో 1 కి రూ.లలో)

వెన్కాబ్: బ్రాయిలర్ ఫారం ధర -78, రిటైల్ ధర -92, చికెన్ విత్ స్కిన్ - 129, చికెన్ స్కిన్లెస్ - 152

భద్రాద్రి రామాలయం వేళలు

ఉదయం 4.30 గంటలకు ఆలయం తలుపులు తెరచి సుప్రభాతం నిర్వహిస్తారు. ఆ తర్వాత ఆరాధన, సేవాకాలం, నివేదన ఉంటుంది. 7 గంటల నుంచి దర్శనాలు ఉంటాయి. ఉదయం 9 గంటలకు నిత్య కల్యాణం ప్రారంభం. మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు తలుపులు మూస్తారు. రాత్రి 9 గంటల వరకు దర్శనాలు ఉంటాయని ఈవో ప్రభాకర శ్రీనివాస్ తెలిపారు.

అభిషేకాలు.. ప్రతీరోజు(ఆదివారం మినహా) భద్రుడి మండపంలో స్వామివారి పాదాలకు అభిషేకం ఉంటుంది. ఇది ఉదయం 7 నుంచి 8.30 వరకు జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ ఆదివారం మూలవరులకు అభిషేకం జరుగుతుంది. టిక్కెట్ ధర రూ.1100. ప్రతీ శుక్రవారం లక్ష్మీతాయారు అమ్మవారి సన్నిధిలో ఉదయం 8.30 నుంచి 9 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100. ప్రతీ మంగళవారం ఆంజనేయస్వామి వారికి అభిషేకం ఉంటుంది. ప్రతీ శనివారం నరసింహ స్వామివారి ఆలయంలో ఉదయం 9 నుంచి 10 వరకు అభిషేకం ఉంటుంది. టిక్కెట్ ధర రూ.100.

శాశ్వత సేవలు(పదేళ్లకు పరిమితం)

శ్రీరామ నవమి మినహా దాత కోరిన రోజు స్వామివారి కల్యాణం చేపించవచ్చు. ఇలా ఏడాదికి ఒక రోజు అవకాశం ఉంటుంది. ఇందుకు రూ.10 వేలు చెల్లించాలి. నలుగురికి అన్నదానం చేయదలిస్తే రూ.1116 చెల్లించాలి. శాశ్వత పట్టాభిషేకం చేయించదలిస్తే ఏడాదిలో ఒకసారి పుష్యమి నక్షత్రం రోజున ఈ అవకాశం వర్తిస్తుంది. ఇందుకు రూ. 2500 చెల్లించాలి. శాశ్వత వాహన సేవకు రూ.10 వేలు చెల్లించాలి.

రాజీవ్కు పురస్కారం

(మొదటిపేజీ తరువాయి) సారించారు. నూతన జిల్లా ఆవిర్భావం తర్వాత కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన ఆయన చెరువుల మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరందించి ప్రభుత్వ లక్ష్యం నేరవేర్చడంలో ఆయన చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం మూడు విభాగాల్లో 12 మంది ఐఏఎస్ అధికారులను 'ఎక్సలెన్స్ అవార్డు -2017'కు ఎంపిక చేయగా అందులో 'ఫ్లషింగ్ ప్రోగ్రామ్స్' విభాగంలో 'మిషన్ కాకతీయ పథకం'లో రాజీవ్గాంధీని ఎంపిక చేశారు.

839 చెరువుల మరమ్మతులు పూర్తి

'మిషన్ కాకతీయ' పథకం ద్వారా జిల్లాలో చిన్ననీటి పారుదల కింద 2,369 చెరువులున్నాయి. వీటిలో 839 చెరువులకు పునరుద్ధరణ, మరమ్మతులు పూర్తి చేయడంతోపాటు మొత్తం 2,369 చెరువులకు జియో ట్యాగింగ్ చేపట్టడంలో కలెక్టర్ తెలంగాణాలోని అన్ని జిల్లాల కన్నా ముందున్నారు. మిషన్ కాకతీయ ఫేజ్-1 (2014-15)లో 430 చెరువులను తీసుకొని అందులో ఒకటి మినహా మొత్తం పూర్తి చేశారు. దీనికోసం రూ.50 కోట్లు ఖర్చు చేశారు. ఫేజ్ -2 (2015-16)లో మొత్తం 510 పనులు తీసుకొని 421 పూర్తి చేశారు. రూ.150 కోట్లు ఖర్చు చేశారు. ఫేజ్ -3 (2016-17)లో మొత్తం 219 చెరువులు తీసుకుంటే అందులో 32 చెరువులను పూర్తి చేశారు. ఇందుకోసం రూ.75 కోట్లు ఖర్చు చేశారు. వర్షాలు రావడంతో మిగిలిన చెరువుల మరమ్మతులు ఆగిపోయాయి. పంటల సాగు పూర్తయ్యాక తిరిగి వాటిని కూడా పూర్తిచేసేందుకు ప్రణాళిక రూపొందించారు. జిల్లాలో ఉన్న 2,369 చెరువుల కింద మొత్తం 1.29లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువుల పునరుద్ధరణ, మరమ్మతుల తర్వాత సాగు విస్తీర్ణం బాగా పెరిగింది.

రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో ప్రత్యేక చొరవ: వెంకటేశ్వరరెడ్డి, ఈఈ

జిల్లాలో 'మిషన్ కాకతీయ' పనులు పూర్తి చేయించడంలో కలెక్టర్ రాజీవ్గాంధీ చొరవ తీసుకుంటున్నారు. రెవెన్యూ పరమైన సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. మిషన్ కాకతీయ, నీటిపారుదల, రెవెన్యూ అధికారుల్ని సమన్వయం చేయడంలో విజయవంతం కావడం వల్లే తమకు కేటాయించిన చెరువులను వీలైనంత తొందరగా పూర్తి చేసి, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలకన్నా ముందుండగలిగాం. కలెక్టర్కి అవార్డు రావడం చాలా ఆనందంగా ఉంది.

'ఈ అవార్డు జిల్లాకు కీర్తి తెచ్చిందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రజల సహకారంతో రూ.కోట్లతో వివిధ అభివృద్ధి పథకాలు చేపడుతున్నాం. అధికారుల అంకితభావానికి గుర్తింపుగా ఈ అవార్డు వచ్చింది. సమష్టి కృషితో ఏదైనా సాధించగలం. ప్రయత్నంలోనే లోపాలు ఉండకూడదు. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి అభివృద్ధి పథకాన్ని విజయవంతం చేసి ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పాటు పడతా'..

కలెక్టర్ రాజీవ్గాంధీ

స్వార్థ రాజకీయాలకు గుణపాఠం చెప్పాలి

ఖమ్మంలో భారీ ఎత్తున ముస్లింల శాంతి ప్రదర్శన

ఖమ్మం గాంధీచౌక్, న్యూస్టుడే: స్వార్థ రాజకీయాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని జమియత్ లేమా ఏ హింద్ జిల్లా అధ్యక్షుడు మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మి పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం నగరంలో జమియత్ ఎలేమా ఏ హింద్ ఆధ్వర్యంలో ముస్లింలు పెద్ద ఎత్తున శాంతి ప్రదర్శన నిర్వహించారు. శాంతి ర్యాలీ కస్పాబజారు, బస్టాండ్ మీదుగా ధర్నా చౌక్ వరకు చేరుకుంది. ఈ ప్రదర్శనలో పెద్ద ఎత్తున ముస్లింలు, ఇస్లాం పండితులు, విద్యార్థులు, వివిధ సంస్థల నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సయీద్ అహ్మద్ ఖాస్మి మాట్లాడుతూ ఈశాంతి ప్రదర్శన మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులకు తగిన బుద్ధి చెబుతుందన్నారు. ఉత్తర భారతంలో దళితులు, ముస్లింలు, మైనార్టీలపై జరుగుతున్న దాడులు, దక్షిణం వైపు మళ్లించే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. దీని కన్నా ముందు ద్వేషం, విద్వేషం రగిల్చేందుకు విచ్ఛిన్నకర శక్తులు ప్రణాళికాబద్ధంగా ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజాస్వామ్య లౌకికవాద స్ఫూర్తితో పరిమళించే పౌరుల భావ స్వేచ్ఛ నేడు తీవ్ర సంక్షోభంలో చిక్కుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రేమానురాగాలు, సౌభ్రాతృత్వం, సోదరభావం పెంపొందించేందుకు తమ శాంతి ప్రదర్శన దోహదపడుతుందని ఖాస్మి అన్నారు. జేయూహెచ్ జిల్లా నాయకులు ముఫ్తి జలాలుద్దీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య లౌకికవాదం బలపడకుండా వైషమ్యాలను పెంచే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. దేశంలో పౌరసమాజం అభద్రతా భావంలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. జేయూహెచ్ జిల్లా నాయకులు మహ్మద్ అసద్ మాట్లాడుతూ స్వాతంత్ర్యంకన్నా ముందు నుంచే దేశంలో జేయూహెచ్ మతపరమైన అసహనంపై పోరాటం చేస్తూ దేశంలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు కృషి చేస్తూ వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో జేయూహెచ్ జిల్లా నాయకులు ముఫ్తి రవూఫ్ ఖాస్మి, ముఫ్తి అల్లావుద్దీన్, ముఫ్తి అబ్దుల్ ఖాలిఖ్, మౌలానా అబ్దుల్ సత్తార్, మౌలానా అబ్దుల్ కరీం, జమాతే ఇస్లామీ హింద్ జిల్లా అధ్యక్షుడు ముజీబుర్ రహ్మాన్, జమాతే అహ్లే హదీస్ జిల్లా కార్యదర్శి మునావర్, ఎండబ్ల్యూఏస్టీ జిల్లా అధ్యక్షుడు నసీర్ఆలీ, వివిధ సంఘాల బాధ్యులు బుడాన్బేగ్, తాజుద్దీన్, జహీర్ఆలీ, మహబూబ్ఆలీ, సలామ్, షౌకత్, ఖమర్, ఖయ్యూం, షేక్.బాబు, ఖురేషి, అయూబ్, అన్వర్, రఫీ, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో భారీ ప్రదర్శన: నగరంలో ముస్లింలు ప్లకార్డులు చేతపట్టి పెద్ద ఎత్తున ప్రదర్శనలో పాల్గొన్నారు. 'మత పరమైన ద్వేషం వద్దు', 'ప్రేమానురాగాలు పంచాలి', సారే జహాంసే అచ్ఛా హిందూస్తాన్ హమారా, భారతీయులంతా ఒక్కటే అంటూ ప్లకార్డులు, ఫ్లెక్సీలు, చేతబట్టి శాంతి ప్రదర్శనలో పాల్గొన్నారు. ట్రాఫిక్కు ఎలాంటి అంతరాయం కలుగకుండా ప్రశాంతంగా ప్రదర్శన కొనసాగింది.


మాట్లాడుతున్న మౌలానా సయీద్ అహ్మద్ ఖాస్మి


నగరంలో ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లింలు

గ్రామ రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే సహించం

ఖమ్మం అర్బన్, న్యూస్టుడే: గ్రామ రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నాలను సహించేది లేదని, ఈ ప్రయత్నం చేసిన గత ప్రభుత్వాలు గాలిలో కలిసిపోయాయని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికె ఉపేందర్రావు అన్నారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థను ఇతర శాఖలో విలీనం చేస్తారని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఖమ్మంలోని సంఘం కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ నాగులుమీరా అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట వీఆర్వోలు నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో గరికె ఉపేందర్రావు మాట్లాడుతూ ఓట్ల కోసం స్వార్థంతో సంస్కరణలు తీసుకువస్తూ వ్యవస్థలను ఛిన్నాభిన్నం చేయడం ప్రభుత్వాలకు, ప్రజలకు మంచిది కాదన్నారు. గత ప్రభుత్వాలకు ఎదురైన అనుభవాలే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. అనాలోచిత నిర్ణయాలు ప్రజలలో అలజడిని, ఉద్యోగులలో అభద్రత భావాన్ని రేకెత్తిస్తున్నాయన్నారు. బంగారు తెలంగాణ సాధనలో భాగస్వాములు అవుతున్న వీఆర్వోల వ్యవస్థ అత్యంత కీలకమైనదని, దీనిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు బియ్యం నరసింహారావు, చీమల నాగేంద్రబాబు, మక్కాలి శ్రీను, ఆర్.వెంకటేశ్వర్లు, మస్తాన్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


సంఘం జిల్లా కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

బోనమెత్తిన పల్లె


ఖమ్మంలో చర్చి కాంపౌండ్ ఆలయం వద్ద సందడి


ఇల్లెందు సాంస్కృతికం: గ్రామ జాతరలో పాల్గొన్న భక్త జనం

పల్లె బోనమెత్తింది.. ముత్యాలమ్మ మెరిసింది.. పంటలు సమృద్ధిగా పండాలని, ప్రతి ఇల్లూ సుఖశాంతులతో తులతూగాలని కోరుతూ గ్రామాల్లో ప్రజలు బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. బొడ్రాయికి పూజలు చేసి, గ్రామ దేవతకు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు అతిథులుగా పాల్గొన్నారు. వేడుకకు వరుణుడు తోడు కావడంతో జిల్లా వ్యాప్తంగా ఏ పల్లెను చూసినా సందడే సందడి. బంధుమిత్రుల రాకతో ప్రతి కుటుంబం కళకళలాడింది. ఆడపడుచుల రాకతో ఇళ్లల్లో సంబరం రెట్టింపైంది.

– న్యూస్‌టుడే యంత్రాంగం


పెద్దమ్మ తల్లి ఆలయానికి పోటెత్తిన భక్తజనం


తల్లాడ: అన్నారుగూడెంలో నాభిశిల వద్ద అటు పూజలు.. ఇటు పిండి వంటలను ఆరగిస్తున్న వానరాలు


చండ్రుగొండ: బోనాలు సమర్పించి మొక్కుకుంటున్న భక్తులు


వెంకటాపురం: బోనాలతో ప్రదర్శనగా వెళ్తున్న శివాపురం మహిళలు


ఖమ్మం గ్రామీణం: ఏదులాపురంలో బోనమెత్తిన మహిళలు


బూర్గంపాడు: మోరంపల్లిబంజరలో పండుగ సందడి


కల్లూరు: గ్రామ వేడుకలో శివసత్తుల నృత్యాలు

భద్రాచలంలో గాలులతో కూడిన వర్షం

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలో ఆదివారం గాలులతో కూడిన వర్షం పడింది. మధ్యాహ్నం నుంచి మబ్బులతో ఉన్న వాతావరణం సాయంత్రం అయ్యేసరికి వర్షంగా మారింది. వర్షంతో చల్లని గాలులు వీచడంతో చలి వాతావరణం కనబడింది. ఆదివారం సెలవు దినంతో పాటు వర్షం పడటంతో రహదారులపై జన సంచారం తగ్గింది. దీంతో రోడ్లు ప్రధాన మార్కెట్లు జన సంచారం లేక ఖాళీగా కనిపించాయి.

కూరగాయల ధరలు

భద్రాచలం: ఉల్లిపాయలు 15, టమాట 60, అల్లం 60, బెండకాయలు 40, దొండకాయలు 30, పచ్చి మిరప 80, బంగాళదుంపలు 20, వంకాయలు 40, క్యారెట్ 80, క్యాబేజీ 30, మునగకాయ మూడు 10, చింతపండు 100, చేమ దుంపలు 40, ఆనప 15, కాకర 40.

చేతి పంపునకు మరమ్మతులు చేయండి

భగవాన్‌దాస్‌కాలనీ, జగదీష్‌కాలనీ(భద్రాచలం పట్టణం), న్యూస్‌టుడే:



మా కాలనీలోని కొత్తమార్కెట్ రోడ్డులో చేతిపంపు పనిచేయక చాలా రోజులైంది. రోడ్డు పక్కన మట్టిపోయడంతో పంపు మట్టిలో కూరుకుపోయింది. దయచేసి మరమ్మతులు చేయాలని కోరుతున్నాం.

- పంపిన వారు: నాని, భగవాన్‌దాస్‌కాలనీ

రోడ్డు మధ్యలో ప్రమాదం పొంచి ఉంది

మా కాలనీ నుంచి ఏఎస్సార్ కాలనీకి వెళ్లే దారిలో సిమెంటు రోడ్డు పగిలి ప్రమాదకరంగా మారింది. ఎప్పుడైనా అది కాలువలోకి కుంగిపోయే ప్రమాదం ఉంది. దయచేసి మరమ్మతులు చేయించాలని కోరుతున్నాం.

- పంపిన వారు: శివ, జగదీష్‌కాలనీ

వివరణ: పట్టణంలోని కాలనీలన్నీ పరిశుభ్రంగా ఉంచేందుకు పనులు చేయిస్తున్నాం. ఎక్కడ మురుగు ఉండకుండా చర్యలు చేపట్టాం. తాగునీటి పంపులకు మరమ్మతులు చేయిస్తున్నాం. మీ పరిసరాలన్నీ త్వరలోనే శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటాం.

– బూక్యా శ్వేత, సర్పంచి



సమస్యలు కోకొల్లలు.. పరిష్కరించేవారెవరు?

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే

గ్రామాల్లో పలు అభివృద్ధి పనులు నిధుల లేమితో నిలిచిపోతున్నాయి. సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. శివారు కుగ్రామాలకు అంతంతమాత్రంగా మంజూరవుతున్న అభివృద్ధి పనులు కొన్ని మధ్యలోనే నిలిచిపోవడంతో స్థానికులకు తిప్పలు తప్పడం లేదు. దుమ్ముగూడెం మండలంలో ఎన్.లక్ష్మీపురం గిరిజన గ్రామం సమస్యలకు నిలయంగా మారింది. ముఖ్యంగా ఎన్.లక్ష్మీపురం గ్రామం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తూర్పుగోదావరి జిల్లాకు కేవలం అర కిమీ సరిహద్దున ఉండటంతోపాటు దుమ్ముగూడెం మండలానికి శివారులో కుగ్రామంగా పేరుబడింది. కొంతకాలం నుంచి ఈ గ్రామం వైపు ప్రజాప్రతినిధులు, అధికారులు కన్నెత్తి చూడటం లేదనే అపవాదు మూటగట్టుకున్నారు. ఇక్కడ అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో గ్రామస్థులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.



అధ్వానంగా తయారైన రోడ్డును చూపుతున్న గ్రామస్థులు

వైద్యం కోసం వెళ్లాలంటే నరకయాతనే

ఎన్.లక్ష్మీపురం గ్రామానికి ఇంతవరకు సరైన రోడ్డు నిర్మాణం జరగలేదు. కొన్ని సంవత్సరాల నుంచి రహదారిపై కంకర పైకి లేచిపోయి అధ్వానంగా తయారైంది. వాహనాలు వెళ్లాలంటే టైర్లకు కంకర గుచ్చుకొని పగిలిపోతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, వివిధ రకాల ఇతర వాహనాలు ఆ రహదారి మీదుగా వెళ్లడానికి నానా యాతన పడుతున్నారు. ఈ రహదారి మీదుగా కొద్దిదూరం వెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పుగోదావరి జిల్లా వస్తుంది. గ్రామస్థులకు ఏదైనా అత్యవసర పనులు ఉంటే మండల కేంద్రానికి రావడానికి గ్రామస్థులు అనేక బాధలు పడాల్సిందే. వైద్యం కోసం ఎవరికైనా ఆరోగ్యం బాగోలేక అత్యవసర పరిస్థితిలో భద్రాచలం, దుమ్ముగూడెం ఆసుపత్రులకు రావాలంటే రోడ్డు మొత్తం కంకర పైకి లేవడంతో 108 వాహనాలు కూడా గ్రామం లోపలకు రావడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో అంగన్‌వాడీ కేంద్రం నూతన భవనం నిర్మాణం పనులు ప్రారంభించారు. భవనం పనులు నాసిరకంగా చేయడంతో గ్రామస్థులందరూ కల్సి గుత్తేదారులపై, అధికారులపై మండిపడి పనులు నిలిపివేశారు. అనంతరం అధికారులు, గుత్తేదారులు గ్రామస్థులను బతిమిలాడి తిరిగి పనులు ప్రారంభించి అర్ధాంతరంగా భవనం పనులు నిలిపివేశారు. ఏడాది దాటుతున్నా అంగన్‌వాడీ భవనం పనులు మాత్రం పూర్తి కావడం లేదు. ఇది వచ్చిపోయేవారికి అలంకార ప్రాయంగా దర్శనమిస్తోంది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రం అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారు. విద్యుత్తు నియంత్రికకు ఫ్యూజులు సరిగా లేకపోవడంతో తరుచూ సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. విద్యుత్తు మెయిన్ వైర్లు ఇళ్లకు ఆనుకొని ఉండటంతో ఎప్పుడు వైర్లు తెగిపోయి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయం గ్రామస్థులను వెంటాడుతుంది. మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల భవనం శ్లాబ్ దెబ్బతిని మరమ్మతులకు గురై వర్షం వస్తే కారిపోతుంది. మరుగుదొడ్లకు తలుపులు ఊడిపోయి మరమ్మతులకు గురయ్యాయి. వంటషెడ్డు లేకపోవడంతో వంట ఏజెన్సీ మహిళలు మధ్యాహ్నం భోజనం, కూరలు తమ ఇళ్ల వద్ద వండుకొని వస్తున్నారు. దీంతో ఓ పక్క విద్యార్థులు, వంట ఏజెన్సీ మహిళలు నానా బాధలు పడుతున్నారు. మిషన్ భగీరథ కింద నిర్మిస్తున్న రక్షిత మంచినీటి పథకం పనులు మధ్యలోనే నిలిపివేశారు. గ్రామం చుట్టూ అల్లివాగు, పెదవాగు ఉండటం వల్ల వర్షం వస్తే గ్రామస్థులకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. రెండు వాగులపై వంతెనలు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇలా గ్రామంలో అనేక సమస్యలు గిరిజనులను వెంటాడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా అధికారుల, గుత్తేదారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేకపోతున్నామని గ్రామస్థులు తమ ఆవేదనను వెలిబుచ్చుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎన్.లక్ష్మీపురం గ్రామానికి అభివృద్ధి ఫలాలు దక్కేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



అర్ధాంతరంగా నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనం



మరమ్మతులకు గురైన విద్యుత్తు నియంత్రిక

ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యల పరిష్కారం

వాజేడు, న్యూస్‌టుడే: కార్మికులంతా ఐక్యంగా ఉద్యమిస్తేనే సమస్యలను పరిష్కరించుకోగలమని జయశంకర్ భూపాలపల్లి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొట్ల చక్రపాణి అన్నారు. వాజేడు మండల కేంద్రంలో శాంతకుమారి, సరిత అధ్యక్షతన జరిగిన సీఐటీయూ సమావేశంలో ఉద్యోగభద్రత, పింఛను, పదవీ విరమణ అనంతరం అందాల్సిన సౌకర్యాల కోసం ప్రభుత్వంపై పోరాడాలని అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలపై రాజకీయ ఒత్తిళ్లు అధికంగా ఉన్నాయని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు మెమోల పేరుతో కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలు, బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒప్పంద ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటివరకు ఏ ఉద్యోగినీ పర్మినెంట్ చేయలేదని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీం కోర్టు ఆదేశాలను తక్షణమే అమలుపర్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీఐటీయూ మండల కార్యదర్శి కొప్పులరఘుపతి, సీపీఎం మండల కార్యదర్శి దబ్బగట్ల లక్ష్మయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చక్రపాణి

ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ముస్లిం మత పెద్దలు

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: మనుషులంతా ఒక్కటే అంటూ భద్రాచలం పట్టణం ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో ఆదివారం శాంతి ర్యాలీ నిర్వహించారు. భద్రాచలంలో అంబేడ్కర్ సెంటర్ నుంచి మసీద్ సెంటర్, యూబీ రోడ్‌లలో, పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. హిందు, ముస్లిం, క్రైస్తవులు అందరూ ఒక్కటేనని, సర్వమత సారాంశం సన్మార్గంలో భగవంతుణ్ని చేరు కోవడమేనన్నారు. సృష్టిలో అన్ని ప్రాణుల కన్నా మానవ ప్రాణికి ప్రత్యేకమైన మాట్లాడే అవకాశం దేవుడు ఇచ్చారని అన్నారు. ఇతరులను మనవాళ్లుగా భావించడం వారిపట్ల ప్రేమా, అనురాగం చూపడమేనని ముస్లిం గ్రంథాలు, మతపెద్దలు బోధిస్తున్న సారాంశమన్నారు. ఈ ర్యాలీలో మునాఫ్, షఫీ, హలీంఖాన్, సర్వర్ మియా, అజ్గర్అలీ, సలీం, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి వేంకటేశ్వరునికి బ్రహ్మారథం

చర్ల, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జరుగనున్న వేంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. దేవస్థానం అధికారులు అభ్యంతరం మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోకి కల్యాణ క్రతువు వేదికను మార్పు చేశారు. కల్యాణ వేదిక, ఏర్పాట్లను తితిదే అధికారులు ఆదివారం పరిశీలించారు. స్వామివారి కల్యాణం కోసం తిరుపతి నుంచి వచ్చిన ప్రత్యేక రథాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని పూజలు చేస్తున్నారు. స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించి మహాభాగ్యం పొందాలంటూ రథం ద్వారా వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కల్యాణం ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు దుర్గాప్రసాద్, భూపతి, రవికుమార్, ప్రసాద్, నాగుబాబు తదితరులు పర్యవేక్షిస్తున్నారు. స్వామివారి కల్యాణం సందర్భంగా ఊరంతా తోరణాలను కట్టిస్తున్నారు. ప్రాంగణంలో విద్యుత్తు దీపాలను అందంగా అలంకరిస్తున్నారు. ఆయిల్ బంకు ఏరియా నుంచి స్వామివారి శోభాయత్ర సాయంత్రం 3 గంటలకు ప్రారంభమవుతుందని సాయంత్రం 6 గంటల నుంచి స్వామివారి కల్యాణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. తితిదే ఆధ్వర్యంలో సాగే ప్రసాద వితరణ కోసం ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నారు. స్వామివారి కల్యాణ క్రతువుకు తితిదే నుంచి వచ్చిన ఏఈ నేతృత్వంలో వేదిక నిర్మాణం చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కల్యాణం వీక్షించాలని ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.



పాతచర్లలో స్వామివారి రథానికి స్వాగతం పలుకుతున్న భక్తులు

భద్రాచలం

వీరభద్రవరంలో వివాదం.. ఇరు వర్గాలపై కేసు నమోదు

వెంకటాపురం, న్యూస్‌టుడే: మండలంలోని వీరభద్రవరంలో ఇరువర్గాల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఘర్షణకు పాల్పడిన వ్యక్తులు ఒకరిపై ఒకరు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఈ వ్యవహారంపై క్షేత్రస్థాయిలో ఎస్సై బండారి కుమార్ వివరాలు సేకరించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆ గ్రామానికి చెందిన కంటె బలరాం సతీమణి రజిత నిత్యావసర సామగ్రి కొనుగోలు చేసేందుకు గ్రామంలోని ఓ కిరాణా దుకాణం వద్దకు వెళ్లింది. మార్గం మధ్యలో అదే గ్రామానికి చెందిన కొప్పుల శేషాద్రి, కుమారస్వామి తన భర్తను వీఆర్‌ఏ ఉద్యోగం నుంచి తొలగించినట్లు బాహాటంగా చర్చిస్తుండగా ఇదేమిటని ప్రశ్నిస్తే తనపై దాడి చేశారని, కులం పేరుతో దూషించినట్లు బాధితురాలు రజిత ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే బలరాం మరో పది మంది వ్యక్తులు మా నివాసానికి వచ్చి అకారణంగా దాడి చేసినట్లు శేషాద్రి, కుమారస్వామి మరో ఫిర్యాదు చేశారు. తిట్టడంతో పాటు దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు.

పది మంది యువకులపై కేసులు నమోదు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: శనివారం రాత్రి ప్రధాన రహదారిపై గొడవ పడి కొట్టుకున్న 10 మంది యువకులపై ఆదివారం న్యూసెన్స్ కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై కరుణాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం.. శనివారం రాత్రి 10.30 గంటలకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో రోడ్డుపై గొడవ పడి కొట్టుకొని రహదారి ప్రయాణికులు ఆటంకం కలిగించిన వారిని ఆదివారం సీసీ కెమెరా ఆధారంగా గుర్తించి పట్టుకున్నట్లు తెలిపారు. పట్టణంలో కొంతకాలంగా కొందరు యువకులు కొన్ని వర్గాలుగా చేరి గుంపులుగా రోడ్లపై తిరుగుతూ గొడవలు పడుతున్న నేపథ్యంలో శనివారం రాత్రి ప్రధాన రహదారిపై గొడవ పడి కొట్టుకున్నారని తెలిపారు. వారిని గుర్తించి పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

ఉద్యోగం నుంచి వీరభద్రవరం వీఆర్‌ఏ తొలగింపు

వెంకటాపురం, న్యూస్‌టుడే: మండలంలోని వీరభద్రవరం వీఆర్‌ఏ కె.బలరాంను ఉద్యోగం నుంచి తొలగిస్తూ రెవెన్యూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ భూమి దస్త్రాల్లో మార్పులు చేసి తన కుటుంబ సభ్యుల పేరుతో ఆ భూమిని అడంగల్‌లో నమోదు చేసుకున్నాడని నిర్ధారణ కావడంతో డిస్మిస్ చేస్తూ శనివారం ఉత్తర్వులను అందజేసినట్లు తహసీల్దారు పి.భిక్షం తెలిపారు. అంకన్నగూడెం రెవెన్యూ గ్రామం పరిధిలోని ప్రభుత్వ భూమిపై వివాదం రావడం, ఆ భూమిని వీఆర్‌ఏ కుటుంబ సభ్యుల పేర్లతో అంతర్జాలంలో నమోదు చేయించుకున్నట్లు గతంలోనే ఫిర్యాదులు అందాయి. ఈ వ్యవహారంపై ములుగు సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్ క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి బాధ్యునిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో డిస్మిస్ ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు.

తొలగింపు సరికాదు...: మాల మహానాడు

వీరభద్రవరానికి చెందిన వీఆర్‌ఏ కంటెం బలరాంను ఉద్యోగం నుంచి తొలగించడం అన్యాయమని మాల మహానాడు మండల కమిటీ ఖండించింది. వెంకటాపురంలో ఆదివారం మోహన్ అధ్యక్షతన ఆ సంఘం సమావేశం జరిగింది. మండల కమిటీ అధ్యక్షుడు సాధనపల్లి చిట్టిబాబు మాట్లాడారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న బలరాంపై కొందరు వ్యతిరేక వ్యక్తులు ఆరోపణలు చేస్తే క్షేత్రస్థాయిలో సమగ్ర దర్యాప్తు చేయకుండా తొలగింపు చర్యలు చేపట్టడాన్ని తప్పుబట్టారు. సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా నాయకులు కాల్వ సుందర్‌రావు, వై.యల్లారావు, రాంబాబు, రవి, ప్రసాద్, ఆదినారాయణ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు

వెంకటాపురం, న్యూస్‌టుడే

- శరవేగంగా దిమ్మెల నిర్మాణం పనులు
- తహసీల్దారు పాలకుర్తి భిక్షం

పరాధీనం, నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భూములను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా యంత్రాంగం రక్షణ పనులను ముమ్మరంగా చేపట్టింది. భూ వివాదాలకు కేంద్రమైన మన్యంలోని వెంకటాపురం మండలంలో ఈ ప్రక్రియకు రెవెన్యూ అధికారులు వేగవంతం చేశారు. తొమ్మిది పంచాయతీల పరిధిలోని రెవెన్యూ గ్రామాల్లో కబ్జాకు గురైన భూములను గుర్తించడం, పెద్ద పెద్ద వృక్షాలు, తుప్పలతో పెరిగిన కనుమరుగైన స్థలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. ములుగు సబ్ కలెక్టర్ వీసీ గౌతమ్ ఆదేశాలతో తహసీల్దారు పాలకుర్తి భిక్షం మండలవ్యాప్తంగా ప్రభుత్వ భూములను గుర్తించి వాటి వద్ద దిమ్మెలను నిర్మించే పనులు చేయిస్తున్నారు. బందగూడెం, వాడగూడెం, వెంకటాపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించి వాటి వద్ద దిమ్మెలను నిర్మించడంతో పాటు ప్రభుత్వ భూమిగా సూచించేలా బోర్డులను ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు తెలిపారు. మండలవ్యాప్తంగా సుమారు 46 ప్రాంతాల్లో ఇప్పటికే దిమ్మెల నిర్మాణ పనులు పూర్తైనట్లు వివరించారు. ఇంకా ఎదిర, వీరభద్రవరం ప్రాంతాల్లో రక్షణ చర్యలు తీసుకునే పనిలో నిమగ్నమైనట్లు వివరించారు. సర్వేయర్, వీఆర్వోలు, ఆర్‌ఐల సహకారంతో పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామన్నారు. అధికారులు దిమ్మెల నిర్మాణానికి ఉపక్రమించడంతో ప్రభుత్వ, గ్రామకంఠం భూములను కబ్జా చేసి నిర్మాణాలు, సాగుభూమిగా మార్చుకున్న కబ్జారాయుళ్ల గుండెల్లో ఆందోళన నెలకొంది. ప్రభుత్వ భూముల ఆక్రమణపై తెలంగాణ సర్కారు సీరియస్‌గానే ఉండటంతో ఏ క్షణంలో ఏలాంటి ఉపద్రవం ముంచుకొస్తుందో అనే ఆందోళన నెలకొంది. రెవెన్యూ అధికారులు కబ్జా భూముల వద్ద దిమ్మెలను ఏర్పాటు చేయడంతోనే చర్యలకు పరిమితం కాకుండా ఆ భూములను స్వాధీనం చేసుకునేలా నిర్ణయాలు ఉండాలని గిరిజన సంఘాలు డిమాండు చేస్తున్నాయి.


బందగూడెంలో ప్రభుత్వ భూమి వద్ద నిర్మించిన దిమ్మె



ప్రభుత్వ భూమిగా సూచిక ఏర్పాటు

వృథా.. వ్యధ

నీటి వనరులపై నిర్లక్ష్యాన్ని చూపితే ఎంతటి జలగోస తప్పదో అందరికి తెలిసిందే. కాని వెంకటాపురం మేజర్ పంచాయతీ అధికారులకు చెవి కెక్కడం లేదు. పట్టణంలోని ప్రధాన రక్షిత నీటి పథకానికి నీటిని అందించే మోటారు వద్ద బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన నల్లా మరమ్మతులకు గురైంది. నిత్యం తాగునీరు వృథాగా పోతోంది. రూ. 200 ఖర్చు చేస్తే మరో నల్లాను బిగించే అవకాశం ఉన్నా చోద్యం చూస్తున్నారు. నల్లా వద్ద నీరు వృథాగా పోతున్న దృశ్యాన్ని ఆదివారం 'న్యూస్‌టుడే' చాయాగ్రాహకంలో బందించింది.

న్యూస్‌టుడే, వెంకటాపురం



ఎన్నికల హామీలను నెరవేర్చాలి

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ములకపాడు సీపీఎం కార్యాలయంలో ఆదివారం పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు వివిధ రకాల రోగాలు బారినపడి నానా ఇబ్బందులు పడుతున్నారని, మెరుగైన వైద్యం అందడం లేదని ఆరోపించారు. జ్వరాలు వ్యాపించి మృత్యువాత పడుతున్నారని తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు దాటుతున్నా ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదని, ప్రజా సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు చేయడం లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి సరియం కోటేశ్వరరావు, నాయకులు బొల్లి సూర్యచందర్‌రావు, మర్మం చంద్రయ్య, కొడాలి లోకేష్‌బాబు, యాసా శ్రీనివాసరెడ్డి, నాగరాజు, తెల్లం సీతమ్మ, సరియం రాజమ్మ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రవికుమార్

కొత్త మార్కెట్‌లో ధర్నా

భద్రాచలం అంబేడ్కర్ సెంటర్, న్యూస్‌టుడే: చనిపోయిన, రోగాలున్న జంతువులను కోసి అధిక ధరలకు మాంసం అమ్మకాలు చేసే మార్కెట్‌లో వ్యాపారులు ప్రజలను దోచుకుంటున్నారని భద్రాద్రి యువజనాభివృద్ధి పోరం అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ అన్నారు. ఆదివారం భద్రాచలం కొత్త మార్కెట్ గేటు వద్ద యువజనాభివృద్ధి పోరం ఆధ్వర్యంలో అధిక ధరలపై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ్ మాట్లాడుతూ.. మాంసం దుకాణాల్లో మేకలు, గొర్రెలు అనే తేడా లేకుండా మోసపూరితమైన విక్రయాలు జరుగుతున్నాయని అన్నారు. విడివిడిగా మాంసం ధరల పట్టికలు ఏర్పాటు చేసి అమ్మకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తూనికల్లో సైతం భారీ మోసాలకు పాల్పడుతున్నారని అధికారుల పట్టించుకోవాలని కోరారు. కోడిమాంసం పక్కనే ఉన్న ఎటపాక, లక్ష్మీపురం గ్రామానికి, భద్రాచలం మార్కెట్ ధరల్లో భారీ వ్యత్యాసం ఉందన్నారు. అసలు చెరువులు కాల్వలు, నదులు లేనిచోట చేపలు కిలో ధర కేవలం రూ.80 ఉంటే అన్ని అందుబాటులో ఉన్న భద్రాద్రిలో కిలో చేపలు రూ.130 నుంచి 160 అమ్ముతున్నారని వాపోయారు. మహిళా కార్యదర్శి రత్నకుమారి, సభ్యులు కృష్ణ, లలిత, సుగుణ, అశోక్, శ్రీను, అంజి పాల్గొన్నారు.

చల్లంగా చూడు తల్లీ

భక్తిశ్రద్ధలతో గ్రామదేవతలకు మొక్కులు

వెంకటాపురం, న్యూస్‌టుడే: మన్యంలోని పల్లెల్లో గ్రామదేవతల ఆలయాల్లో సందడి నెలకొంది. కార్తీకమాసం ఆదివారం కావడంతో గ్రామీణులు ఇంటి దేవతలకు మొక్కులను సమర్పించుకున్నారు. మండల కేంద్రంలోని శివాపురం, మహాలక్ష్మి ఆలయం, జక్కులవీధి, సున్నంబట్టి, నాయకులగూడెం, పాత్రాపురం, బోదాపురం, వాడగూడెంలకు చెందిన ప్రజలు ఆయా గ్రామాల్లోని మహాలక్ష్మి, ఎర్రమ్మ, ముత్యాలమ్మ గుడులకు తరలివెళ్లి భక్తిశ్రద్ధలతో పూజించారు. సకుటుంబంగా ఆలయాలకు వెళ్లడంతో పండుగ వాతావరణం చోటుచేసుకుంది. శివాపురం మహిళలు బోనమెత్తి డప్పు వాయిద్యాలతో ఇక్కడి మహాలక్ష్మి ఆలయం వద్దకు పురవీధుల గుండా తరలివెళ్లారు. పాడిపంటలు సమృద్ధిగా దిగుబడులను ఇవ్వాలని, కుటుంబాలను ఎల్లవేళలా కాపాడాలంటూ చల్లగా చూడమని తల్లులను వేడుకున్నారు. కాలనీ వాసులు సహపంక్తిగా మేకలను మొక్కుగా చెల్లించుకున్నారు. పప్పు, బెల్లం పలహారాలను భక్తులకు పంపిణీ చేశారు. మేళతాళాలతో తరలివెళ్లడంతో గ్రామదేవతల ఆలయాలు సందడిగా మారాయి.


వెంకటాపురం: మహాలక్ష్మి ఆలయం వద్ద మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ పండుగ

వాజేడు, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలోని గ్రామాలలో శ్రావణ మాసంలో నిర్వహించే ముత్యాలమ్మ పండుగను జగన్నాథపురంలో ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. శ్రావణ మాసంలో నిర్వహించే ముత్యాలమ్మ పండుగలో భాగంగా 'బండి'ని సాగనంపే కార్యక్రమంలో గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొని ముడుపులు చెల్లించుకున్నారు. గ్రామస్థులంతా బొడ్రాయి వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు. గ్రామ దేవతకు నైవేద్యాలు సమర్పించి ముడుపులు, మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలతో కొలువుండాలంటూ పూజారులు ముడుపులు చెల్లించుకున్నారు.


వాజేడు: ముడుపులు చెల్లిస్తున్న భక్తులు, పండుగను తిలకిస్తున్న గ్రామస్థులు

పంద్రాగస్టు పతాకావిష్కరణకు మంత్రి పద్మారావు

కొత్తగూడెం: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లాలో జరిగే జాతీయ పతాకావిష్కరణకు రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, క్రీడల మంత్రి టి.పద్మారావు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. మంగళవారం కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి హాజరై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు ఇప్పటికే జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు కూడా మంత్రి పద్మారావు హాజరయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పాటైన తర్వాత తొలిసారి జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

★ సింగరేణి సంస్థ కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశవనం మైదానంనలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనుంది. ఆ సంస్థ ఛైర్మన్, సీఎండీ శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారు.

16న ఖమ్మంలో నిరుద్యోగ సదస్సు

గట్టయ్య సెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీచేయాలనే ఉద్దేశంతో ఈ నెల 16న ఖమ్మం భక్తరామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న నిరుద్యోగ సదస్సుకు తెఐకాస ఛైర్మన్ ప్రొ కోదండరాం రానున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధినేని కర్ణకుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక గిరిప్రసాద్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కర్ణకుమార్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో నిరుద్యోగులకు అన్యాయం జరుగుతోందని, నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తప్పనిసరిగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడాలని మాయమాటలు చెప్పి తీరా రాష్ట్రం ఆవిర్భవించాక నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకుండా వారిని ఆంధ్ర పాలకుల మాదిరిగానే ఈ ప్రభుత్వం మోసానికి పాల్పడుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పిన కేసీఆర్ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయట్లేదో నిరుద్యోగులకు సమాధానం చెప్పాలన్నారు. ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో నమోదు చేసుకున్న ప్రతీ నిరుద్యోగికి నెలకు రూ.5వేల జీవన భృతి, డీఎస్సి నోటిఫికేషన్ వంటి డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నానబాల రామకృష్ణ, కటుకూరి సతీష్‌రెడ్డి, వెంపటి రాము, పోతుల సుదర్శన్, ఎండి.రఫీ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి.. ఆలస్యమే!

సర్వర్ సమస్యతో తొలగని ఇక్కట్లు


దరఖాస్తుదారుల నిరీక్షణ

పురపాలక సంఘాల్లో భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం


ఆగిపోయిన నిర్మాణం

సత్తుపల్లి, న్యూస్‌టుడే

ఇళ్ల నిర్మాణాలకు అనుమతులిచ్చే పేరిట పురపాలక సంఘాల్లో జరుగుతున్న అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా గత ఏడాది ఆన్‌లైన్‌లో అనుమతులు ఇచ్చేలా 'ఈజీ ఆఫ్ డూయింగ్' పద్ధతిని ప్రవేశ పెట్టింది. అయితే ఆ సర్వర్ మొరాయిస్తుండటంతో చాలా రోజులుగా రాష్ట్రంలోని 74 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఆన్‌లైన్ సేవలు అంతంత మాత్రంగా కొనసాగుతున్నాయి. హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏలో ఏర్పాటు చేసిన ఒకే ఒక సర్వర్‌ను రాష్ట్రంలోని అన్ని పురపాలకాలకు అనుసంధానం చేయటంతో భారం పెరిగి అది సరిగా పని చేయడం లేదని సంబంధిత అధికారులు చెబుతున్నారు. దీంతో సకాలంలో అనుమతి పత్రం రాక ఇళ్ల నిర్మాణం చేపట్టాలనుకునే వారు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు రుణం తీసుకునే వారికి సైతం ఈ అనుమతి పత్రం ఎంతో అవసరం.



ఉభయ జిల్లాల్లో ధరఖాస్తుల పరిస్థితి ఇదీ..

పురపాలకం	అప్‌లోడ్ అయినవి	మంజూరు అయినవి	మంజూరు కావలసినవి
సత్తుపల్లి	42	30	12
ఖమ్మం	153	890	263
కొత్తగూడెం	167	55	98 (తిరస్కరణకు గురైనవి)
మధిర	49	18	31
ఇల్లెందు	6	3	3

సర్వర్ మొరాయిస్తోంది..

శ్రీనివాస్, కమిషనర్, సత్తుపల్లి పురపాలక సంఘం

దరఖాస్తులు అప్‌లోడ్ చేయటానికి 10 ఎంబీపీఎస్ నెట్ అవసరం. ప్రభుత్వం 2 ఎంబీపీఎస్ సదుపాయమే కల్పిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఒక సర్వర్ ఉండటంతో ఇబ్బంది ఏర్పడింది. దరఖాస్తు అప్‌లోడ్ కావడానికి చాలా సమయం పడుతోంది. దీంతో భవన నిర్మాణ అనుమతుల్లో జాప్యం చోటుచేసుకుంటోంది. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం.

ఎన్నాళ్లీ నిరీక్షణ?

- ఇంటి నిర్మాణానికి సంబంధించిన ప్లాన్, ఫోటోలు, ఈసీ తదితర పత్రాలన్నీ కలిపి తనిఖీ కోసం హైదరాబాద్‌లోని సర్టిఫికెట్ ప్రొసెసింగ్ యూనిట్ (సీపీయూ)కు పంపాలి.
- అక్కడికి దరఖాస్తు చేసుకున్నా అనుమతుల మంజూరీలో జాప్యం జరుగుతుండటంతో కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.
- మరోవైపు నిర్మాణాల అనుమతులకు పత్రాలు సిద్ధం చేసుకున్న వారికీ వెబ్‌సైట్‌లో నమోదు చేయడానికే చాలా సమయం పడుతోంది.
- శ్రావణ మాసంలో ఎక్కువగా ఇళ్ల నిర్మాణాలు ఆరంభిస్తారు. ఇప్పుడు ప్రారంభిస్తే వచ్చే వేసవి నాటికి గృహప్రవేశం చేయవచ్చని ఆలోచిస్తారు. ఈ పరిస్థితుల్లో నిర్మాణ అనుమతులు రాక పలువురు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మరికొందరు ఇక లాభం లేదని భావించి అనుమతులు రాకున్నా తప్పనిసరి పరిస్థితుల్లో ఇళ్ల నిర్మాణాలకు పూనుకుంటున్నారు.

కిన్నెరసాని నుంచి 8 వేల క్యూసెక్కుల నీరు విడుదల

పాల్వంచ గ్రామీణం, న్యూస్‌టుడే: కిన్నెరసాని రిజర్వాయర్‌లో నీటి మట్టం పెరిగింది. 405.50 అడుగులు నుంచి 407 అడుగులకు నీటి మట్టం చేరడంతో కేటీపీఎస్ అధికారులు ఆదివారం రెండు గేట్లు ఎత్తి 8 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇల్లెందు, గుండాల ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు రిజర్వాయర్‌లో వచ్చి కలుస్తుండడంతో గంట గంటకు ఇన్‌ఫ్లో పెరుగుతుంది. కిన్నెరసాని పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదివారం సాయంత్రం నుంచే కేటీపీఎస్ అధికారులు మైకులతో గ్రామాల్లో హెచ్చరికలు జారీ చేశారు. రాత్రి 10 గంటల అనంతరం రాజాపురం చప్టాని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. మోటార్లను సైతం రైతులు ఒడ్డున పెట్టుకోవాలని సూచించారు.


కిన్నెరసాని రిజర్వాయర్

జలపాతంలో జనహోరు

★ పోటెత్తిన పర్యాటకులు

వాజేడు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులతో జలపాతం జనహోరుగా మారింది. వరుస సెలవులు రావడంతో బొగత జలపాతం సందర్శనకు పర్యాటకుల తాకిడి పెరిగింది. జలపాతంలో సందర్శకుల సందడితో అటవీ ప్రాంతం జనారణ్యంగా మారింది. ఆదివారం సెలవు కావడంతో సుమారు ఐదు వేల మందికి పైగా పర్యాటకులు అటవీశాఖ సిబ్బంది పేర్కొంటున్నారు. పర్యాటకుల వాహనాలతో అటవీ ప్రాంతం జాతరను తలపిస్తోంది. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో జలపాతం నిండుగా ప్రవహిస్తోంది. జలపాతం అందాలను తిలకించిన పర్యాటకులు తన్మయత్వంతో పులకించిపోతున్నారు. జలపాతం వరద నీటిలో చిన్నారుల కేరింతలతో తల్లిదండ్రులు ఆనందపరవశులవుతున్నారు. వరద నీటిలో చిన్నారులు నీటిలో ఆడుకునేందుకు చేస్తున్న మారాం తల్లిదండ్రులకు ఆనందాన్ని కలిగిస్తోంది. దూరప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు పొదల మధ్య, చెట్లకింద భోజనాలను చేస్తున్నారు.

★ పర్యాటకుడి ప్రాణాలు రక్షించిన రెస్క్యూ టీమ్: బొగత జలపాతంలో ఉల్లాసం పొందుతున్న పర్యాటకుల అత్యుత్సాహం సందర్శకులకు ఇబ్బందులను కలిగిస్తోంది. వరద నీటిలో మునిగిపోతున్న ఓ పర్యాటకుడిని రెస్క్యూ టీమ్ కాపాడిన సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. జలపాతం వరద నీటిలో ఈత కొడుతూ మునిగిపోతున్న నర్సంపేటకు చెందిన ఓ వ్యక్తిని రెస్క్యూ టీమ్ సభ్యుడు కొప్పనాతి శ్రీను రక్షించారు. మునిగిపోతున్న సమయంలో తీరానికి చేర్చడంతో ప్రాణాపాయం నుంచి గట్టెక్కినట్లు రెస్క్యూ టీమ్ సభ్యుడు శ్రీను పేర్కొన్నారు. లోతైన వరదనీటిలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నా వినిపించుకోని పర్యాటకులు ప్రమాదాలకు గురవుతున్నారు.


బొగత జలపాతంలో పర్యాటకుల కోలాహలం


జలపాతం సందర్శనకు వస్తున్న పర్యాటకులు

కళ్లెదుటే తల్లి మృతి.. తల్లడిల్లిన పసి హృదయాలు

● పండుగకు వెళ్తుండగా ప్రమాదం
● మృతురాలు చర్ల అటవీ అధికారి భార్య



సంఘటనా స్థలంలో దీనంగా చిన్నారులు

బూర్గంపాడు, న్యూస్‌టుడే: సొంతూరిలో పండుగను సంబరంగా చేసుకునేందుకు బయల్దేరిన ఓ అధికారి కుటుంబం.. మార్గం మధ్యలోనే చిన్నాభిన్నమైంది. ఆ ఇంటి ఇల్లాలు మృత్యువాత పడింది. కళ్లెదుటే కన్నుమూసిన తల్లిని చూసి ఆ పసి హృదయాలు తల్లడిల్లాయి. ఓ వాహనదారుడి తప్పిదం, అప్పటి వరకు ఆనందంగా ఉన్న ఆ కుటుంబాన్ని విషాదంలోకి నెట్టింది. ఈ హృదయ విదారక సంఘటన బూర్గంపాడు మండలం పోలవరం గ్రామం సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అటవీ అధికారి భార్య భూక్యా ప్రియాంక(26) దుర్మరణం పాలైంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భూక్యా లాలు చర్ల ప్రాంతంలో అటవీశాఖలో అసిస్టెంట్ బీట్ అధికారిగా పని చేస్తున్నారు. ఆయన ఆదివారం తన భార్య ప్రియాంక, కూతుళ్లు రూప(6), ఫణిశ్రీ(3)తో కలిసి తీజ్ పండుగ కోసం కొత్తగూడెం సమీపంలోని రేగళ్లకు బయల్దేరారు. మార్గమధ్యలో లాలు వెళ్తున్న వాహనాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా కుక్కునూరు మండలంలోని దామరచర్లకు చెందిన వెంకన్నబాబు వెనుక నుంచి ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. గుంతలను తప్పించే క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో రహదారిపై పడిపోయిన ప్రియాంక తీవ్రంగా గాయపడ్డారు. ఆమెకు ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలిస్తున్నంతలోనే మృత్యువాతపడ్డారు. కళ్ల ముందే కన్నతల్లి మరణించడంతో ఆ చిన్నారులు రోదించడం చూపరులను కంటతడి పెట్టించింది. లాలు, అతని పిల్లలు, ప్రమాదానికి కారణమైన వెంకన్నబాబు సురక్షితంగా బయటపడ్డారు. బూర్గంపాడు హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



ప్రియాంక మృతదేహం

ఆకతాయిలకు వార్నింగ్

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఓ విద్యార్థినిని వేధించిన నలుగురు ఆకతాయిలను షీటీం పోలీసులు అదుపులోకి తీసుకుని మొదటి తప్పుగా భావించి హెచ్చరించి వదిలేశారు. తల్లిదండ్రులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి పిల్లల ప్రవర్తనపై శ్రద్ధ పెట్టాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే.. నగర శివారు యూపీహెచ్ కాలనీకి చెందిన ఓ విద్యార్థిని పాఠశాల విద్యనభ్యసిస్తుంది. పాఠశాలకు వెళ్లి వస్తుండగా తరచూ వైకొండాయిగూడెంకు చెందిన ముగ్గురు మైనర్లు ఆ బాలికను అటకాయిస్తూ వేధిస్తున్నారు. ఈ విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు షీ టీంను ఆశ్రయించారు. ఈ విభాగం ఇన్‌ఛార్జి సీఐ అంజలి ఆ ముగ్గురి వివరాలు సేకరించి స్టేషన్‌కు పిలిపించారు.

తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలుడు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి తప్పిపోయి భద్రాచలం వచ్చిన 12 ఏళ్ల బాలుడిని భద్రాచలం ఎస్సై ఆదివారం వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఎస్సై కరుణాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం భద్రాచలంలో తిరుగుతున్న బాలుణ్ని విచారించగా తప్పిపోయినట్లు తెలిసిందని, వరంగల్ జిల్లాలోని హసన్‌పర్తి మండలం శీతంపేటకు చెందిన కృష్ణకాంత్‌గా గుర్తించామని వివరించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించి అప్పగించినట్లు వివరించారు.



తప్పిపోయిన బాలుణ్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

దారి మళ్లించి.. దౌర్జన్యం చేసి..

వృద్ధురాలి గొలుసు లాక్కెళ్లిన ఆటోడ్రైవర్

బూర్గంపాడు, న్యూస్‌టుడే: నమ్మకంగా గమ్యస్థానం చేరుస్తానని నమ్మబలికిన ఓ ఆటోడ్రైవర్.. మరొకరితో కలిసి వృద్ధురాలైన ప్రయాణికురాలిని దోచుకున్న సంఘటన బూర్గంపాడు మండలం మోతెలో ఆదివారం జరిగింది. పోలీసులు, ఇరవెండికి చెందిన బాధితురాలు కాకాటి సీతమ్మ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఇరవెండికి చెందిన సీతమ్మ భర్త సారపాకలోని ఐటీసీ పరిశ్రమలో కార్మికుడిగా ఇటీవలే ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా వచ్చిన డబ్బుతో సీతమ్మకు నాలుగు తులాల బంగారుతాడు చేయించారు. ఆదివారం తన భర్తకు మందులు తెచ్చేందుకు భద్రాచలం బయలుదేరిన సీతమ్మ, గ్రామ కూడలిలో వేచి చూస్తుండగా ఓ ఆటో రావడంతో అందులో ఎక్కారు. ఆటోలో డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తి ఉన్నాడు. మోతె దగ్గరకు రాగానే బియ్యం బస్తాలు వేసుకుని రావాలంటూ డ్రైవర్ ఆటోను జనసంచారం లేని పుష్కర ఘాట్ రహదారికి మళ్లించాడు. కొద్దిదూరం వెళ్లాక సీతమ్మపై దాడిచేసి మెడలోని బంగారు తాడు లాక్కున్నారు. దుండగులను ప్రతిఘటించడంతో వృద్ధురాలి చెవికి గాయమైంది. గొలుసు లాక్కున్న వెంటనే వారు అక్కడ్నుంచి పారిపోయారు. కొద్ది సేపటి తర్వాత తేరుకున్న బాధితురాలు మోతె గ్రామంలోకి వచ్చి స్థానికులకు జరిగిన విషయాన్ని చెప్పింది. వారు వెంటనే చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా దుండగుల ఆచూకీ లభించలేదు. సంఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు బూర్గంపాడు హెడ్‌కానిస్టేబుల్ దాసరి సత్యనారాయణ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.



బాధితురాలు సీతమ్మ

స్వాతంత్య్ర సమరయోధుడు గోపిరెడ్డి మృతి

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్య్ర సమరయోధుడు శీలం గోపిరెడ్డి(95) శనివారం రాత్రి మృతి చెందారు. ఆయన కొన్నాళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. గోపిరెడ్డికి ఆరుగురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. గోపిరెడ్డి మృతదేహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సర్పంచులు బహదూర్‌ఖాన్, ఎస్.హనుమంతరావు, కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యులు ఉషాకిరణ్ పరామర్శించారు.



గోపిరెడ్డి (దాచిన చిత్రం)

నేరెళ్ల ఘటనపై కేసీఆర్ మాటలన్నీ అబద్ధాలే: పోతినేని



సమావేశంలో మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం వస్తే దళితులే పాలకులన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు అదే దళితులు, పేదలను విస్మరిస్తున్నారని సీపీఎం రాష్ట్ర నాయకులు పోతినేని సుదర్శన్ విమర్శించారు. నేరెళ్ల ఘటనలో దళితులను పోలీసులు చిత్రహింసలకు గురిచేసిన సంఘటనపై ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఆరోపించారు. పోలీసులు ఎవరినీ కొట్టలేదని, చిత్రహింసలు పెట్టలేదని బుకాయించడం అన్యాయమన్నారు. స్వయంగా వారిని పరామర్శించిన మంత్రి కేటీఆర్ చెప్పిన మాటలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సైని సస్పెండ్ చేయడంతో ప్రభుత్వం తన తప్పును అంగీకరించినట్లయిందన్నారు. పార్టీ జిల్లా కమిటీ సమావేశం ఆదివారం మంచికంటి భవన్‌లో ఏర్పాటైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న పోతినేని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి తీవ్రమైన వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో నేరెళ్ల ఘటనపై దిద్దుబాటు ప్రక్రియను ప్రభుత్వం చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దోషులైన పోలీసులు, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు నష్ట పరిహారంతోపాటు మెరుగైన వైద్యం అందించాలన్నారు. వారిపై కేసులను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి కాసాని అయిలయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య, కమిటీ సభ్యులు కె.పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, కె.బ్రహ్మాచారి, జ్యోతి, యాకయ్య, పద్మ, నాగేశ్వరరావు, పుల్లయ్య, రేణుక, జాటోతు కృష్ణ పాల్గొన్నారు.

ముంచెత్తిన వాన


దమ్మపేట, న్యూస్‌టుడే: దమ్మపేట మండలాన్ని ఆదివారం భారీవర్షం ముంచెత్తింది. మండలంలోని పట్వారీగూడెం, అంకంపాలెం, గండుగలపల్లి గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఇప్పటికే చెరువులన్నీ నిండు కుండలను తలపిస్తున్నాయి. మల్లెపూల వాగుకు వరదనీరు సమృద్ధిగా చేరుతోంది. పట్వారీగూడెం గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా మిషన్ భగీరథ పనుల కోసం అస్తవ్యస్తంగా కాలువ తవ్వటంతో, వరదనీరు మొత్తం రోడ్డుపైకి చేరుకుంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గండుగలపల్లిలో ప్రాథమిక పాఠశాల, పంచాయతీ కార్యాయాల్లోకి వరదనీరు చేరుకొంది. రోజంతా మండలంలో వర్షం కురుస్తూనే ఉంది.



పట్వారీగూడెంలో రోడ్డుపై పారుతున్న వరదనీరు

గుండాలలో జోరు వాన

గుండాల, న్యూస్‌టుడే: గుండాల మండలంలో ఆదివారం భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా ఏడుమెళికెల, కిన్నెరసాని, జల్లేరు, నడిమి, దున్నపోతుల, మల్లన్న వాగులు పొంగిపొర్లాయి. చెట్టుపల్లి, శంభునిగూడెం, రేగులగూడెం, నల్లచెల్క, దేవళ్లగూడెం, రోళ్లగడ్డ, తక్కళ్లగూడెం, సాయనపల్లి, యలగలగడ్డ, భీమునిపల్లి, సాయనపల్లి, నాగారం, పాలగూడెం, కన్నాయిగూడెం, నర్సాపురంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి రాకపోకలు సాగించలేకపోయారు. వాగులు దాటలేక వెనుదిరిగారు. ఏటా వర్షా కాలంలో ఇదే సమస్య అని, వాగులపై వంతెనలు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా వేడుకున్నారు.



ఉప్పొంగిన ఏడుమెళికెల వాగు

సామాజిక సేవతోనే సంతృప్తి: సంజయ్ సింగ్

బూర్గంపాడు, న్యూస్‌టుడే: జీవితంలో వ్యక్తిగతంగా, హోదాపరంగా ఎంత ఎదిగినప్పటికీ సామాజిక సేవలోనే సంతృప్తి లభిస్తుందని ఐటీసీ కేంద్ర కార్పొరేట్ కమిటీ (సీఎంసీ) సభ్యులు, కాగితపు పరిశ్రమల విభాగం సీఈవో సంజయ్‌కుమార్ సింగ్ అన్నారు. సారపాకకు చెందిన రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్‌భద్రా నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఆదివారం రాత్రి స్థానిక భద్రాచలం పబ్లిక్‌స్కూల్(ఐటీసీ) కళాభారతిలో వేడుకగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి కార్పొరేట్ రోటరీక్లబ్‌గా ఆవిర్భవించిన స్వచ్ఛంద సంస్థ అనేక ఏళ్లుగా భద్రాచలం, బూర్గంపాడు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆయన అభినందించారు. అనంతరం సంస్థ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఐటీసీ-పీఎస్‌పీడీ జనరల్ మేనేజర్ (మానవ వనరుల విభాగం) ప్రబోధ్‌కుమార్ పాత్ర, సీనియర్ అధికారి కూనిశెట్టి రాంబాబు, యువజన విభాగం అధ్యక్ష, కార్యదర్శులు కొంచాడ వెంకటేశ్, ఎం.బాలకృష్ణతో రోటరీక్లబ్ డిస్ట్రిక్టు-3150 గవర్నర్ జె.అబ్రహాం ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ డిస్ట్రిక్టు-3150 అసిస్టెంట్ గవర్నర్ శ్రీనివాసరావు, పూర్వ గవర్నర్ డా.టి.విజేందర్‌రావు, ఐటీసీ అధికారులు బి.మకరంద్, ఎన్.బి.శ్రీనివాసరావు, ఎస్.వెంకట్రావు, దాస్ తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరించిన నూతన అధ్యక్ష కార్యదర్శులతో ముఖ్య అతిథులు

రారండోయ్.. బాపు బొమ్మలు చూద్దాం




ఆకట్టుకునే రీతిలో ఉన్న శ్రీరామ పట్టాభిషేకం




రావణుడి ఆగడాల గురించి విష్ణుమూర్తికి గోడువెళ్లబోసుకుంటున్న దేవతలు

భద్రాచలం రామాలయ కల్యాణ మండపానికి చెందిన స్టేడియంలోని మూడు గదుల్లో గతంలో బాపు బొమ్మల రామాయణం భక్తులకు సాక్షాత్కరించేది. వీటి ఆలనాపాలనా లేకపోవడంతో కొన్ని దెబ్బతిన్నాయి. వర్షాకాలంలో వచ్చే వరదల్లో పలుమార్లు ఈ గదుల్లోకి నీళ్లు చేరి ఈ బొమ్మలు దెబ్బతిన్నాయి. ఈ పరిస్థితుల్లో వీటిని భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈవో ప్రభాకర శ్రీనివాస్ చర్యలు చేపట్టారు. రామాయణ కథను కళ్లకు కట్టినట్లు ఉండే 70 బొమ్మలను గురువారం తానీషా మండపంలోకి చేర్చారు. వీటిని ఎక్కడ అమర్చనున్నారో గుర్తించి భక్తుల ప్రదర్శనార్థం ఉంచనున్నారు. ఫ్లెక్సీ తరహాలో మందపు కాగితంపై ఈ బొమ్మలు ముద్రించి ఉండడంతో చూపరులను ఆకట్టుకుని ఆధ్మాత్మిక సాగరంలో తేలియాడిస్తున్నాయి. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారైన బాపు బొమ్మలు కరకట్టపై దర్శనమిస్తున్నాయి. ఆలయ ప్రాంగణంలో రామాయణ చిత్ర పటాలు తన్మయులను చేస్తున్నాయి. ఇప్పుడు వీటిని కూడా ప్రదర్శనలో ఉంచితే భద్రాద్రి ఎక్కడ చూసినా అంతా రామమయమై భక్తులను మంత్రముగ్ధులను చేయడం ఖాయం.


భద్రాచలం, న్యూస్‌టుడే




జనక మహారాజుకి నాగేటి చాలులో దొరికిన సీతమ్మ



అయోధ్యకు తిరిగి రావాలని రాముడ్ని వేడుకుంటున్న భరతుడు



మూర్ఛపోయిన లక్ష్మణుడు తేరుకునేలా సంజీవ పర్వతాన్ని తీసుకొస్తున్న ఆంజనేయుడు



రావణుడితో భీకరపోరు చేస్తున్న జటాయు పక్షి

స్ఫూర్తి

సతీశ్.. శెభాష్

జీవిత పాఠం నేర్పిన అనుభవం

సామాజిక సేవతో ముందుకు..



సబ్‌ఇన్‌స్పెక్టరు సతీశ్

ఆకలి పోరాటం... బాలకార్మికుల వెతలు నిండారుగా అనుభవించారు. పేద కుటుంబంలో పుట్టినా.. చదువుకోవాలన్న తపన.. ప్రభుత్వ ఉద్యోగంపై మక్కువతో కష్టాలను ఎదురీదారు. వెన్ను తట్టి ప్రోత్సహించే వారు కరవైన.. స్వయంకృషితో విజేతగా నిలబడ్డారు. తన అనుభవాలనే పాఠాలుగా చెబుతూ అందరితో స్నేహంగా మెలుగుతున్నారు. సామాజిక సేవలో భాగస్వామిగా ఉంటూ తనకంటూ ఒక ముద్రవేసుకున్న ఇల్లెందు సబ్‌ఇన్‌స్పెక్టరు కొప్పుల సతీశ్ స్ఫూర్తిగాథ ఇదీ. పట్టుదల.. కఠోరసాధన.. క్రమశిక్షణతో విజయాలు సొంతం చేసుకోవచ్చని నేటి యువతకు దిశానిర్దేశం చేస్తున్నారు..

ఇల్లెందు సాంస్కృతికం, న్యూస్‌టుడే



శిక్షకులకు అభ్యసన సామగ్రి అందిస్తూ..



తరగతిలో పాఠాలు బోధిస్తూ..

వరంగల్ జిల్లా కరీమాబాద్‌లో నిరుపేద కుటుంబంలో జన్మించిన సతీశ్ తండ్రి హమాలీ. తల్లి చేసే బీడీ కార్మిక వెతలను కళ్లారా చూశారు. తనను కూడా బాలకార్మిక స్థితి చుట్టుముట్టినా విద్యాభ్యాసాన్ని విడనాడలేదు. కష్టాల నుంచి బయట పడాలనే పట్టుదలతో ముందుకు వేసిన అడుగులు ఆయనను ఎస్సై హోదాలో నిలిపింది. ఉద్యోగ సాధనలో ఆయన పడిన శ్రమను నేటి యువతకు చెబుతుంటారు. ప్రతి రోజూ ఉదయాన్నే 8కిలోమీటర్లు సైకిల్‌పై మైదానం చేరుకుని వ్యాయామం చేసేవారు. ఆర్థిక ఇబ్బందులు చదువుకు ఆటంకం కల్గిస్తున్నా.. మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పనిజేస్తూ సార్వత్రిక దూరవిద్య ద్వారా డిగ్రీ పూర్తి చేసి మొదట కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించుకున్నారు. ఆ శిక్షణలో ఉండగానే ఎస్సై ఉద్యోగాన్ని పొందారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకున్న ఈ ఎస్సై విద్యార్థి దశలో ఎదురయ్యే కష్టాలను నిలదొక్కుకొని ముందుకు సాగాలంటున్నారు. తాను ఉద్యోగం చేసిన గుండాల, టేలకుపల్లి, ఇల్లెందు ప్రాంతాల్లో పలువురు యువతకు స్ఫూర్తినిస్తూ ఉద్యోగ విధుల్లోనూ ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలందుకున్నారు.

యువతకు ఉచిత శిక్షణ నిస్తూ..

బాలకార్మిక నిర్మూలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో మూడేళ్లుగా పాల్గొంటూ 323మంది పిల్లలను గుర్తించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి ఇప్పటి వరకూ ఆరుసార్లు ఈ కార్యక్రమంలో పాల్గొని 232 మంది పిల్లల తల్లిదండ్రులకుకు కౌన్సిలింగ్ నిర్వహించి హాస్టల్స్‌లో చేర్పించారు. కొంతమందిని సంక్షేమ గృహాలకు పంపించారు. గత రెండేళ్లుగా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్మీ, పోలీస్ ఉద్యోగ శిక్షణకు ఉచితంగా తర్ఫీదును ఇస్తున్నారు. శారీరక దారుఢ్యంతో పాటు గణితం, సైన్స్ సబ్జెక్టులను బోధిస్తున్నారు. ఇల్లెందు డివిజన్‌లోని మారుమూల ప్రాంతాల్లోని 70మంది పేద విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్‌ను అందజేశారు. క్రికెట్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారులకు ఉచితంగా క్రీడాసామగ్రిని అందజేశారు.

విద్యార్థి దశలోనే.. ప్రజాస్వామ్య 'పునాదులు'

- పాఠశాలల్లో నమూనా ఎన్నికల నిర్వహణ
- బాలలసభలతో పరిపాలనపై అవగాహన
- నాయకత్వ లక్షణాలకు 'ప్రతిభే' గీటురాయి

భావి పౌరుల్లో సత్సంప్రదాయాలకు శ్రీకారం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రధానమైనవి. ప్రభుత్వ పాలనలో కీలమైనవి. భావిభారత పౌరులుగా మారే ముందు చిన్నప్పటి నుంచే వీటిపై అవగాహన ఉంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. పాఠశాలల్లో స్వయంపాలన దినోత్సవం ఏటా నిర్వహిస్తున్నారు. ఇటీవల నమూనా అసెంబ్లీ, నమూనా పార్లమెంటు, ఎన్నికలు కొత్త అంశాలుగా చేరాయి. గతంలో ఎక్కడో ఒక చోట నిర్వహిస్తున్నా ప్రస్తుతం ఎక్కువ విద్యాసంస్థల్లో ఇది ఒక భాగమైంది. భిన్నత్వంలో ఏకత్వం, ప్రపంచంలోనే పటిష్టమైన రాజ్యాంగం సొంతమైన భారత దేశంలో ప్రజాస్వామ్యం గురించి భావిపౌరులకు అవగాహన అందించాల్సిన ఆవశ్యకత నేడు ఎంతో ఉంది. ఈనేపథ్యంలో కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం, ఫలితాల గురించి 'న్యూస్‌టుడే' కథనం.



కూసుమంచిలో జడ్పీఎస్ఎస్ నమూనా అసెంబ్లీ దృశ్యం (దాచిన చిత్రం)

జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేశ్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి విజయలక్ష్మిబాయి ఇటీవల కాలంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఓటు విలువ, ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పలు విషయాల గురించి విద్యార్థులతో చర్చించారు. అనంతరం ముఖాముఖి కూడా నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సీడీలను కూడా జిల్లా విద్యాశాఖ పాఠశాలలకు పంపిణీ చేసింది. విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించటానికి, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన విషయాల గురించి అవగాహన కల్పించటం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో కూడా కలెక్టర్ ఎన్నికల విధానం గురించి భావి పౌరుల బాధ్యతల గురించి అవగాహన కల్పించారు.

నమూనా ఎన్నికలు

విద్యార్థుల్లో బాల్యం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు 'నమూనా ఎన్నికలను' పాఠశాలల్లో ఇటీవల నిర్వహించే సంప్రదాయం పెరుగుతోంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో కూడా నమూనా ఎన్నికలను, పాఠశాల స్థాయి ఎన్నికలను నిర్వహిస్తున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల నిర్వహణ మాదిరిగా వీటిని నిర్వహిస్తున్నారు. అధిక శాతం ఈఎన్నికలు ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్నాయి. నమూనా ఎన్నికల్లో విజయం సాధించిన విద్యార్థులనే ఎస్‌పీఎల్‌గా, ఏఎస్‌పీఎల్‌గా, క్లాస్ లీడర్‌గా, క్రీడల కార్యదర్శిగా, సాంస్కృతిక కార్యదర్శిగా కూడా బాధ్యతలు అప్పగిస్తున్నారు.

పాలనతీరు తెలిసేలా..

దేశం, రాష్ట్రం పరిపాలన తెలిసేలా నమూనా అసెంబ్లీ, నమూనా పార్లమెంటు నిర్వహిస్తున్నారు. బాలల సభ పేరుతో వీటిని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో యాజమాన్యాలు ఏర్పాటు చేస్తున్నాయి. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులుగా విద్యార్థులే వ్యవహరిస్తున్నారు. ఇవి మిగతా విద్యార్థుల్లో ఆసక్తి కల్గించడంతోపాటు అవగాహన పెంపొందిస్తున్నాయి. ఆయా పాత్రల్లో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ప్రతిభ, క్రమశిక్షణకే పెద్దపీట

విద్యార్థి సంఘం ఎన్నికలను రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే విద్యార్థి ఏరకమైన క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడకుండా ఉండాలి. 60 శాతం మార్కులను తప్పని సరిగా సాధించాలి. 80శాతం హాజరు కలిగి ఉండాలి. ఈరకమైన నిబంధనలు పెట్టుకోవటం వల్ల మంచి లక్షణాలు కలిగిన విద్యార్థులు మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్యానికి వన్నె తెచ్చే ప్రయత్నం ఇది. ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ఎలాంటి పనులు చేస్తారో తెలుసుకోటానికి సుమారు 15సంస్థల మీడియా ప్రతినిధులను కూడా నియమించటం విశేషం. విద్యాసంస్థల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ, పోలీసుల పాత్ర, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలు మొత్తం విద్యార్థి సంఘం ఎన్నికల్లో అమలు చేయటం విశేషం. ఓటు వేసే వయస్సు రాక ముందే ఓటు హక్కును వినియోగించుకోవటంపై విద్యార్థులు ఎంతో సంబరపడి పోతున్నారు. ఎన్నికల ప్రకటన, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ తదితర వ్యవహారాలన్నీ అచ్చం నిజమైన ఎన్నికలను తలపించే విధంగా జరుగుతున్నాయి.



ఖమ్మంలోని ఓ పాఠశాలలో నమూనా ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు

ఫలితాలు ఆశాజనకం

నమూనా ఎన్నికల్లో గెలిచిన విద్యార్థులను గమనిస్తే మంచి వాక్చాతుర్యం, స్నేహభావం, చదువులో ఆసక్తి, విద్యార్థులతో సత్సంబంధాలు ఉన్న వారినే అధికంగా గెలిపించినట్లు ఉపాధ్యాయులు గమనించారు. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులే కాకుండా మంచి నాయకత్వ లక్షణాలు ఉన్న ఇండిపెండెంట్లు సైతం విద్యార్థి సంఘం ఎన్నికల్లో విజయం సాధించి అందర్నీ ఆశ్చర్యపరిచారు. దీనిలో ఉపాధ్యాయులు కేవలం ప్రేక్షక పాత్రమే వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల కూడా ఈ విషయంలో ఎంతో సహకరిస్తున్నారు.

ఓటు విలువ తెలిపే ప్రయత్నం

ఎస్.విజయలక్ష్మిబాయి, డీఈవో, ఖమ్మం



ప్రజాస్వామ్యం, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించటం కోసం విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహిస్తున్నాం. మంచి నాయత్వ లక్షణాలు ఉన్న విద్యార్థిని ఎన్నుకోవటం ద్వారా భవిష్యత్తులో కూడా మంచి రాజకీయ నాయకుడ్ని ఎన్నుకునే అవకాశం ఉంటుందనే ఉద్దేశం. కూసుమంచి, బోనకల్లు, ఇతర ప్రాంతాల్లో కూడా జిల్లా కలెక్టర్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ద్వారా ఎన్నికల ప్రక్రియకును విద్యార్థులకు వివరించటం జరుగుతోంది. ప్రతి పాఠశాలలో కూడా ఈఅవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.


ఖమ్మం జిల్లాలో...	
ప్రాథమికోన్నత పాఠశాలలు:	360
విద్యార్థులు:	31,800
ఉన్నత పాఠశాలలు:	223
విద్యార్థులు:	21,079

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో...	
ప్రాథమికోన్నత పాఠశాలలు:	205
విద్యార్థులు:	21,750
ఉన్నత పాఠశాలలు:	145
విద్యార్థులు:	13,512

పుస్తక పఠనం విజ్ఞానం పదిలం

- పాఠశాలల్లో గ్రంథాలయాలు

ముదిగొండ, న్యూస్‌టుడే



ఒక మంచి పుస్తకం.. వంద మంది స్నేహితులతో సమానం. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించడానికి పుస్తక పఠనమే కీలకం. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు ఫుడ్4 థాట్ సంస్థ కృషి చేస్తోంది. మండలంలో ఐదు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. పాఠశాలలోని ప్రతి గ్రంథాలయానికి 200 పుస్తకాలను అందజేశారు. పాఠశాలల్లో గ్రంథాలయాల నిర్వహణకు ఒక ఉపాధ్యాయుడును కేటాయించి నిర్వహిస్తున్నారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందిస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పాఠ్య పుస్తకాలకే పరిమితమవుతున్నారు. విజ్ఞానం, వినోదం, విషయ పరిజ్ఞానం అందించే పుస్తకాలతో పాఠశాలల్లోనే గ్రంథాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మండలంలోని బాణాపురం, పెద్దమండవ, కమలాపురం, వల్లభి, గంధసిరి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో దిల్లీకి చెందిన ఫుడ్4 థాట్ సంస్థ గ్రంథాలయాలను ఏర్పాటు చేసింది. ప్రతి పాఠశాలల్లోని గ్రంథాలయానికి 200 పుస్తకాలను అందజేశారు. ఫుడ్4 థాట్ సంస్థ పుస్తకాలు అందజేయగా వాటిని భద్రపరచటానికి అవసరమైన బీరువాలను బాణా డెవెలప్‌మెంట్ ఫౌండేషన్ వారు వితరణగా అందజేశారు. ప్రతి పాఠశాలకు ఒక బీరువాను అందజేశారు.



పాఠశాలకు అందించిన పుస్తకాలు

పుస్తక పఠనానికి ప్రత్యేక తరగతులు

పాఠశాలల్లో చదువుతున్నప్పటికి పాఠ్య పుస్తకాల్లో ఉన్నవి తప్ప బయటి ప్రపంచం, వ్యక్తులు, ప్రాంతాలు గురించి తెలిసే అవకాశం లేదు. ఆంగ్లంలో పలువురు కవులు రాసిన కథలు, చరిత్రకారుల జీవిత చరిత్రలు వంటివి తెలియకుండా పోతున్నాయి. పాఠశాలలకు అందజేసిన పుస్తకాల్లో ఆంగ్లం, తెలుగు, హిందీ పుస్తకాలు ఉన్నాయి. పాఠశాలల్లో పుస్తక పఠనానికి సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. గ్రంథాలయాల నిర్వహణకు ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి వారికి వాటి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ప్రతిరోజు విద్యార్థులతో పుస్తకాలను చదివిస్తున్నారు. గ్రంథాలయాల్లోని పుస్తకాలకు సంబంధించి రిజిస్టర్ నిర్వహిస్తున్నారు. ఇందులో విద్యార్థుల పేర్లు నమోదు చేసి అవసరమైన పుస్తకాలను విద్యార్థుల ఇంటికి ఇస్తారు. విద్యార్థులు వాటిని చదివిన తరువాత పాఠశాలలో ఇచ్చి వేరొక పుస్తకం ఇంటికి తీసుకవెళ్ల వచ్చు.



బాణాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థుల పుస్తక పఠనం

పుస్తకమే.. ఓ మంచి స్నేహితుడు

రవికిరణ్‌రాజు, బాణాపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల గ్రంథాలయ ఇన్‌ఛార్జి



విజ్ఞానం పెంపొందించే పుస్తకాలను విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి.. వాటిని విద్యార్థులచే చదివిస్తున్నాం. పుస్తక పఠనంతో విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుంది. విద్యార్థులకు పఠనాసక్తి పెరుగుతుంది. కొత్త పుస్తకాలు చదవాలన్న ఆకాంక్ష పెరుగుతుంది. విద్యార్థులు పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి చదువుతున్నారు.

సర్వమత శాంతి ప్రదర్శన

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: విద్వేషాన్ని చిమ్ముతున్న శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకొందామన్న నినాదంతో కొత్తగూడెం పట్టణంలో ఆదివారం సాయంత్రం శాంతి ప్రదర్శన నిర్వహించారు. జమియత్-ఉల్మా-ఇ-హింద్ ఆధ్వర్యంలో పాత డిపో నుంచి ఈ ప్రదర్శన రైల్వే స్టేషన్ దాకా కొనసాగింది. వర్షంలోనే పలు మతాల పెద్దలు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రైల్వేస్టేషన్ వద్ద జమాయతే అధ్యక్షుడు మహ్మద్ అహ్మద్ జుబేర్ అధ్యక్షతన ఏర్పాటైన సభలో మాజీ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు, సీఎస్ఐ చర్చి పాస్టర్ రాజ్‌మనోహర్, వేద పండితులు రమణశర్మ, సికిందర్‌సింగ్, జమాతే ఇస్లామీ అధ్యక్షుడు గాజీసలావుద్దీన్, మహ్మద్ అబ్దుల్ రబ్, సీసీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రసంగించారు. స్వాతంత్య్రం కోసం సాగిన సమరంలో ఎంతోమంది వీరమరణం పొందారని అన్నారు. బ్రిటిష్ పాలకులనుంచి విముక్తిని సాధించుకొన్నామన్నారు. స్వాతంత్య్ర ఉద్యమంలో అన్ని మతాలవారు ఐక్యంగా పోరాడుతుంటే ఆంగ్లేయులు విభజించి పాలించు నినాదంతో ఐకమత్యాన్ని దెబ్బతీశారన్నారు. ఖురాన్, బైబిల్, భగవద్గీత, గురుగ్రంథ్ లాంటి పవిత్రగ్రంథాలు సమాజానికి మంచినే బోధించాయన్నారు. కానీ కొన్ని శక్తులు తమ పబ్బం గడుపుకొనేందుకు ఆ పవిత్రతలను దెబ్బతీస్తూ ప్రజల మధ్య విద్వేషాగ్నిని రగిలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జమాయితే ఉల్మా-ఇ-హింద్ జిల్లా కార్యదర్శి మౌలానా ఇనయతుల్లా, మౌలానా అబ్దుల్ ఖరీం, వై. శ్రీనివాస రెడ్డి, జోసెఫ్‌కుమార్, పున్నంసింగ్, మౌలానా అజ్గర్‌అలీ, ఇనయతుల్లాఖాన్, అబ్దుల్ రహీం, పాస్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.


శాంతి ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ముస్లింలు, హిందువులు సోదరభావంతో మెలుగుతున్నట్లు ముస్లిం ఐక్యవేదిక నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జామే మసీదు నుంచి శాస్త్రిరోడ్, రాజీవ్‌మార్కెట్, అంబేద్కర్ కూడలి, నటరాజ్ ఏరియాల్లో ముస్లిం సోదరులు శాంతి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి ఉంటున్నారన్నారు. కావాలనే కొన్ని శక్తులు హిందు, ముస్లింలను మతం పేరుతో విడదీయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపించారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్య వేదిక నాయకులు మౌలానా అలీ, ఫయాజ్‌హల్, గౌసుద్దీన్, మహమూద్ ఖాన్, మంజూర్, ఇతర పార్టీల నాయకులు రాంబాబు, మోహన్‌రావు, ఉపేందర్ పాల్గొన్నారు.


శాంతి ప్రదర్శన నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

రోజువారీ ధరల విధానాన్ని రద్దు చేయాలి

❖ పెట్రోలియం డీలర్ల జిల్లా సదస్సులో వక్తలు

బూర్గంపాడు, న్యూస్‌టుడే: పెట్రోలియం డీలర్ల సమస్యలు పరిష్కరించాలని, రోజువారీ ధరల విధానాన్ని రద్దు చేయాలని డీలర్ల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం సారపాకలోని ఐటీసీ-ధరావత్ రాజు ఫంక్షన్ హాలులో సంఘం జిల్లా అధ్యక్షుడు చందు నాయక్ అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చించారు. పెట్రోలియం డీలర్ల సంఘాల జాతీయ సమాఖ్య సభ్యుడు హరికిషన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఒక బంకులో పని చేస్తూ మధ్యలో మానేసిన సిబ్బందిని. . 'నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ)' ఉంటనే వేరే బంకులో చేర్చుకోవాలని తీర్మానించారు. ఓ వైపు కమిషన్ పెంచుతున్నామని చెప్పి, మరోవైపు దొడ్డిదారి విధానంలో కోత అమలు చేసే విధానాన్ని పెట్రోలియం కంపెనీలు మానుకోవాలని కోరారు. సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఆందోళనలు చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. సంఘం జిల్లా నాయకులు రాధాకృష్ణ, హరీశ్‌రాణీ, తోళ్ల కిశోర్, కొక్కిరేణి రాజా, జనార్దన్, ప్రవీణ్‌గుప్తా, దుర్గాప్రసాద్, భద్రునాయక్, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర వేడుకలకు ముస్తాబు

సింగరేణి(కొత్తగూడెం), న్యూస్‌టుడే: స్వాతంత్య్ర వేడుకల కోసం ప్రకాశం మైదానం ముస్తాబవుతోంది. ఏటా పట్టణంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సింగరేణి ఛైర్మన్ ఎన్.శ్రీధర్ ఈ వేడుకలో పాల్గొని మైదానంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, స్కౌట్స్, గైడ్స్, బ్యాండ్ పార్టీ ఆయనకు గౌరవ వందనాన్ని సమర్పించనుంది. దీనికోసం కొద్ది రోజులుగా కసరత్తు జరుగుతోంది. వేడుకల్లో భాగంగా ఛైర్మన్ సింగరేణి ఉద్యోగులనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ వేడుకలో వివిధ ఏరియాల్లోని ఉత్తమ కార్మికులను సన్మానించనున్నారు. చివరగా వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు 8 సాంస్కృతిక ప్రదర్శనలను ఇవ్వనున్నారు. అనంతరం సివిల్ విభాగ కార్యాలయం సమీపంలోని ఖాళీ ప్రాంతంలో మొక్కలను నాటే కార్యక్రమాన్ని ఛైర్మన్ ప్రారంభించనున్నారు. స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని కూడా ఆయన ప్రారంభించనున్నారు.


వేడుకల కోసం ముస్తాబవుతున్న ప్రకాశం మైదానం

ఆగస్టుపైనే ఆశలు

● సాగర్ ఆయకట్టు రైతుల్లో నైరాశ్యం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టు భూములు బీడు పడ్డాయి. వరుసగా మూడో సంవత్సరం ఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్‌లో పంటలు సాగు చేసే పరిస్థితులు అనుకూలించక దిక్కులు చూస్తున్నారు. జిల్లాలో 2,51,800 ఎకరాల ఆయకట్టు ఉండగా అందులో 1.26 లక్షల ఎకరాలు మాగాణి భూములున్నాయి. మెట్ట భూముల్లో ఆరుతడి పంటలు వర్షాధారంగా సాగు చేసినా మాగాణి భూముల్లో వరి తప్ప వేరే పంట సాగు చేసే అవకాశం ఉండదు. దీంతో ఆయకట్టులోని రైతులు నాగార్జున సాగర్ జలాశయం ఎప్పుడు నిండుతుందా అని ఎదురు చూస్తున్నారు. గత పదేళ్లలో సాగర్ జలాశయం నుంచి నీటి విడుదల తీరును పరిశీలిస్తే గత రెండేళ్లు వరుసగా ఖరీఫ్ పంటలకు సాగునీటిని సకాలంలో విడుదల చేయలేదు. అంతకు ముందు ఏటా జులై, ఆగస్టు నెలల్లో సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి ఆయకట్టుకు సరఫరా చేసేవారు. ఇలాంటి పరిస్థితి గత మూడేళ్లుగా మారిపోతోంది. ఎగువ కృష్ణా నదిపై కర్ణాటకలో ఆలమట్టి, నారాయణపూర్ జలాశయాలు పూర్తిగా నిండిన తర్వాతే దిగువన జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే సమయంలో సాగర్, శ్రీశైలం జలాశయాల పరివాహక ప్రాంతంలో గత మూడేళ్లుగా నైరుతి రుతు పవనాల ప్రభావం కనిపించటంలేదు. దీంతో ఈ రెండు జలాశయాల్లోకి నీరు రావటంలేదు. గత రెండేళ్లు వరుసగా ఆగస్టులో నీటిని విడుదల చేసినా అవి తాగునీటి అవసరాలు తీర్చేందుకే. సాగునీటి సరఫరాకు తగిన నీటి నిల్వ సాగర్ జలాశయంలోకి చేరటంలేదు. గతేడాది అక్టోబర్ చివరివారం నుంచి జిల్లాలోని సాగర్ ఆయకట్టులో నిలిచిఉన్న ఆరుతడి పంటలను కాపాడేందుకు నీటిని వారబందీ విధానంలో సరఫరా చేశారు. అంతకు ముందు సంవత్సరంలోనూ అదే పరిస్థితి.

రాష్ట్రాల విభజన అనంతరం సాగర్ ఎడమ కాలువకు నీటి కేటాయింపులిలా..

- ❖ ఎడమ కాలువకు కేటాయింపు: 132 టీఎంసీలు
- ❖ తెలంగాణ: 99.75 టీఎంసీలు
- ❖ ఆంధ్రప్రదేశ్: 32.25 టీఎంసీలు
- ❖ ఖమ్మం జిల్లాలో సాగర్ ఆయకట్టుకు నీటి కేటాయింపు: 32 టీఎంసీలు
- ❖ పూర్వ నల్గొండ జిల్లాలో సాగర్ ఆయకట్టుకు నీటి కేటాయింపు: 45 టీఎంసీలు
- ❖ హైదరాబాద్ నగరం, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి కేటాయింపు: 23 టీఎంసీలు

సాగర్‌పై ఆశలు వదులుకోవాల్సిందేనా...?: వరుసగా మూడేళ్ల నుంచి ఏర్పడుతున్న పరిస్థితుల వల్ల జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతులు నీటిపై ఆశలు వదులుకుంటున్నారు. ప్రత్యామ్నాయంగా బావులు, బోర్లు తవ్వకుంటున్నారు. గత 30 ఏళ్లుగా సాగర్ నీటితో సస్యశ్యామలంగా మారిన జిల్లాలోని ఆయకట్టు తాజా పరిణామాలతో బీడు పడుతోంది. కూసుమంచి, నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం గ్రామీణం, రఘునాథపాలెం, ఖమ్మం అర్బన్, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, వేంసూరు, ఎర్రుపాలెం, మధిర, బోనకల్లు, చింతకాని మండలాల్లో సాగర్ ఆయకట్టు భూములు విస్తరించి ఉన్నాయి. ఈ మండలాల్లోని రైతులు సాగర్ కాలువల కింద భూముల్లో పశువులను మేపుతున్నారు. ఇప్పటికే తుంగ గడ్డి పెరిగి వేరే పంట సాగు చేసేందుకు అవకాశం లేకుండాపోయిందని వాపోతున్నారు. సాగర్ నీటికి ప్రత్యామ్నాయం కల్పించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.


చింతకాని మేజర్ పంట కాలువ

సాగర్ జలాశయం, పాలేరు జలాశయం నుంచి గత అయిదేళ్లుగా నీటి విడుదల వివరాలిలా..

సంవత్సరం	సాగర్ నీటిమట్టం	నీటి విడుదల తేదీ	పాలేరులో నీటి మట్టం	నీటి విడుదల తేదీ
2013	565.80	4.8.2013	19.85	9.8.2013
2014	525.50	12.8.2014	19.35	30.8.2014
2015	510.20	18.10.2015	12.85	17.8.2015
2016	514.20	26.8.2016	20.45	24.9.2016
2017(ఈరోజు)	500.04	---------	19.00	---------

సాగర్ జలాశయంలో నీరు లేదు: పుల్లయ్య, ఎన్నెస్పీ మానిటరింగ్ ఈఈ, ఖమ్మం

ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటి మట్టం డెడ్ స్టోరేజ్‌కి పడిపోయింది. జలాశయంలో నీటి మట్టం పెరిగితేనే నీటి విడుదలపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. గతంలో జులై, ఆగస్టు నెలల్లోనే కాలువలకు నీటిని విడుదల చేసే వారు. ఈ ఆగస్టులో ఎగువ కృష్ణా పరివాహక ప్రాంతంలో పెద్ద వర్షాలు కురిస్తాయని ఆశిస్తున్నాం. పెద్ద వర్షాలు కురిస్తే వారం రోజుల్లో సాగర్ నిండుతుంది. ఆగస్టు నెలాఖరు వరకు వేచి చూద్దాం. అప్పటికీ సాగర్ జలాశయం నిండకపోతే ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం చేయాల్సి ఉంటుంది.



సింగరేణి ఉత్తమ కార్మికులు వీరే..


కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి వ్యాప్తంగా ఉత్తమ కార్మికుల జాబితాను యాజమాన్యం ఆదివారం విడుదల చేసింది. ఒక్కో ఏరియా నుంచి ఒక్కో ఉద్యోగిని ఉత్తమ కార్మికునిగా ఎంపికచేసి స్వాతంత్య్ర దినోత్సవం రోజున వారిని సన్మానిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం జరగనున్న స్వాతంత్య్ర వేడుకల్లో సన్మానించే ఉద్యోగుల జాబితా వెలువడింది. సింగరేణి ఛైర్మన్ ఎన్.శ్రీధర్ చేతుల మీదుగా వీరికి సన్మానం జరగనుంది.

❖ కె.సంజీవరెడ్డి, హెడ్ ఓవర్‌మెన్, కేటీకే 6, భూపాలపల్లి ఏరియా ❖ ఎం.రామచందర్‌రెడ్డి, ఈపీ ఆపరేటర్, ఓసీ2, రామగుండం3 ఏరియా ❖ బస్వపత్రి వెంకటేశ్వర్, ఈపీ ఆపరేటర్, జీడీకే ఓసీపీ3, రామగుండం2 ఏరియా ❖ దేవరకొండ సోమశేఖర్, ఫిట్టర్, జీడీకే11, రామగుండం1 ఏరియా ❖ కోరుట్ల యాదగిరి, ఈపీ ఆపరేటర్, ఓసీ2, బెల్లంపల్లి ఏరియా ❖ పువ్వుల కృష్ణమోహన్‌రావు, సీనియర్ మైనింగ్ సర్దార్, ఆర్కే1ఏ, మందమర్రి ఏరియా ❖ గుండా శ్రీనివాస్, ఈపీ ఆపరేటర్, ఎస్ఆర్‌కే ఓసీపీ, శ్రీరాంపూర్ ❖ ఈసం శ్రీను, ఈపీ ఆపరేటర్, ఓసీ4 సెక్షన్, పీకే ఓసీ, మణుగూరు ❖ ఎస్.యోగానందరాజు, ఈపీ ఎలక్ట్రీషియన్, జేకే ఓసీ, ఇల్లెందు ఏరియా ❖ టీవైఎస్ ప్రసాద్, ఛార్జ్‌హ్యాండ్(మెకానికల్), వీకే-7, కొత్తగూడెం ఏరియా ❖ పొన్నోజు వెంకటరమణ, ఓవర్‌సీర్, ఎస్టీపీపీ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్

పీవీకాలనీ (మణుగూరు), న్యూస్‌టుడే: మణుగూరు సింగరేణి ఏరియాలో ఉత్తమ కార్మికులను యాజమాన్యం ప్రకటించింది. అవార్డుకు ఎంపికైన వారిలో గంగాధర ససేం ద్రక్షప్ (ఈపీ ఆపరేటర్ పీకే ఓసీ), ఎండీ గాలిబ్ (ఫోర్‌మెన్, పీకే ఓసీ), సురమళ్ల సురేష్ (ఈపీ వెల్డర్ పీకే ఓసీ), కె.అంకిరెడ్డి (ఛైన్‌మెన్ ఓసీ 4), జి.శ్రీనివాసరావు (వెల్డర్ కేసీహెచ్‌పీ), వి.నారాయణ (ఈపీ ఆపరేటర్ మణుగూరు ఓసీ), పి.దుర్గయ్య (ఆపరేటర్ కేపీయూజీ, కొండాపురం) ఉన్నారు. ఈ ఏడుగురు ఉత్తమ కార్మికులకు పీవీ కమ్యూనిటీ హాలులో మంగళవారం జరిగే స్వాతంత్య్ర దినోత్సవంలో యాజమాన్యం సన్మానించనుంది. మణుగూరు ఏరియాలో ఈపీ ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఈసం శ్రీను కొత్తగూడెంలో జరిగే స్వాతంత్య్ర వేడుకల్లో సింగరేణి ఎండీ చేతుల మీదుగా సన్మానం పొందనున్నారు. ఉత్తమ కార్మికులుగా ఎంపికైన వారికి మణుగూరు ఏరియా ప్రధాన అధికారి చిలుకూరి నర్సింహారావు, అధికార ప్రతినిధి సీతారాం తదితరులు అభినందనలు తెలిపారు.

సమస్యల పరిష్కారంలో గుర్తింపు సంఘం విఫలం

కొత్తగూడెం (సింగరేణి), న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో గుర్తింపు సంఘమైన తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం విఫలమైందని ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి డాలయ్య ఆరోపించారు. ఆదివారం రుద్రంపూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఐదేళ్లుగా గుర్తింపు సంఘంగా కొనసాగుతున్నా కార్మికులకు చేసిందేమీ లేదన్నారు. గ్రూపు విభేదాలతో, పైరవీలతో కాలయాపన చేసిన గుర్తింపు సంఘానికి తగిన బుద్ధి చెప్పేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణాత్మక, రక్షణ, జేసీసీ సమావేశాల్లో కార్మికుల కోసం ప్రత్యేకంగా చేసిందేమీ లేదన్నారు. ఏఐటీయూసీతో ఐఎన్‌టీయూసీ పొత్తు కోసం చర్చలు జరుగుతున్నాయని, దీనిపై ఒక నిర్ణయానికి వస్తే రెండు సంఘాలకు లాభం చేకూరుతుందన్నారు. వచ్చే గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు ఎన్ఎస్ఆర్ మూర్తి, నాగభూషణం, శ్రీనివాస్, ఉదయ్‌శంకర్, రజాక్, మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డాలయ్య


తల్లాడలో మూతపడిన దాల్‌మిల్లు

అపరాలు.. అవరోధాలు

వ్యవసాయ మార్కెట్‌లో కందులు, పెసలు


● అధికారుల విస్తృత ప్రచారం

● అధిక విస్తీర్ణంలో సేద్యం ● పంట చేతికొచ్చాక దక్కని మద్దతు ధర

ఖమ్మం వ్యవసాయం, న్యూస్‌టుడే

అపరాల సాగును పెంచటానికి గత రెండేళ్ల నుంచి కూడా కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేసి కొంత వరకు విజయం సాధించింది. దీంతో ఖమ్మం జిల్లాలో పత్తికి బదులు అనేక మంది రైతులు పెసర, కంది, మినుము లాంటి పంటల వైపు ఆసక్తి చూపారు. తీరా పంట చేతికొచ్చిన తర్వాత రైతులకు మాత్రం ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర కూడా లభించటం లేదు. దీని వల్ల రైతులు కష్టాల పాలవుతున్నారు.

ఇవీ లెక్కలు

1970వ దశకం నుంచి 2000 వరకు కూడా అవిభాజ్య ఖమ్మం జిల్లాలో అపరాల సాగు విస్తీర్ణం గణనీయంగా ఉండేది. ఆ తర్వాత వాణిజ్య పంట అయిన పత్తి వచ్చిన తర్వాత అపరాల సాగువిస్తీర్ణం చాలా వరకు తగ్గిపోయింది. 2007-08 నుంచి 2014-15వరకు వరకు గణనీయంగా సాగు విస్తీర్ణం పడిపోయింది. గత ఐదారేళ్ల నుంచి క్వింటా కందుల కనీస మద్దతు ధర రూ.4700 నుంచి రూ.5000 వరకు ఉండేది. అప్పుడు క్వింటా కంది పప్పు ధర రూ.70 వరకు మాత్రమే ఉండేది. 2014-15 సంవత్సరంలో మాత్రం కిలో రూ.150ల నుంచి రూ.180ల వరకు పలికింది. పెసర పప్పు కిలో రూ.90లు పలికింది.

ఈ సంవత్సరం ప్రభుత్వం కందులకు కనీస మద్దతు ధర రూ.5050లుగా ప్రకటించింది. వ్యవసాయ మార్కెట్‌లో మాత్రం రైతుల నుంచి కేవలం రూ.3300 నుంచి రూ.3600 మధ్యనే అధికంగా కొనుగోలు చేస్తున్నారు. అపరాల పంటను నమ్ముకుని సాగు చేసిన రైతులు మాత్రం గిట్టుబాటు ధర రాక నిండా మునిగారు. అదే విధంగా పెసరకు ప్రభుత్వం క్వింటాకు కనీస మద్దతు ధర రూ.5400లుగా ప్రకటించింది. మార్కెట్‌లో మాత్రం రూ.4000 నుంచి రూ.4200 మధ్యనే అధికంగా కొనుగోలు చేస్తున్నారు. క్వింటాకు రైతులు రూ.1000ల నుంచి రూ.1200ల వరకు నష్టపోతున్నారు.

దాల్ మిల్లులకు కష్టాలు..

జిల్లాలో అపరాల పంట సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉన్న సమయంలో దాల్ మిల్లులు 80వరకు ఉన్నాయి. ఇప్పుడు వాటి సంఖ్య 60కి తగ్గిపోయింది. ప్రధానంగా ఖమ్మం నగరంతో పాటు మధిర, వైరా, తల్లాడ, కల్లూరు తదితర ప్రాంతాల్లో ఉన్నాయి. పప్పులను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయటంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో ఉంది. ఇక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, న్యూదిల్లీ, గుజరాత్‌లకు ఎక్కువగా ఎగుమతి చేస్తున్నారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హైదరాబాద్, నిర్మల్, నిజామాబాద్, గోదావరిఖని మార్కెట్‌లకు కూడా ఎక్కువగా రవాణా చేస్తున్నారు. ప్రస్తుతం ఒక్క ఖమ్మం నగరం నుంచి రోజుకు ఐదారు లారీల సరకు ఎగుమతి అవుతోంది. సీజన్‌లో మాత్రం 15నుంచి 20లారీల సరకును వ్యాపారులు ఎగుమతి చేస్తారు. ఇప్పుడు విదేశాల నుంచి పప్పులు దిగుమతి అవుతున్న నేపథ్యంలో దాల్ మిల్లులకు కష్టాలు తప్పటం లేవు. ఆఫ్రికా ఖండంలోని దేశాలతో పాటు మయన్మార్ నుంచి కూడా మన దేశానికి ఎక్కువగా పప్పులు దిగుమతి అవుతున్నాయి.

★ మార్కెట్‌కు కొత్త పెసలు రానున్నాయి. ఉన్న పెసలకు గిట్టుబాటు ధర లేక పోవటం వల్ల, కొత్తగా వచ్చే పెసలకు కూడా ధర లేకుంటే తమ పరిస్థితి ఏమిటని రైతులు అందోళన చెందుతున్నారు. కందులు వచ్చే సీజన్ జనవరి నుంచి ఏప్రిల్ వరకు ఎక్కువగా ఉంటుంది. ఇప్పుడు మార్కెట్‌లో కూడా పప్పులకు డిమాండ్ ఎక్కువగా లేదు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులతో పాటు ఇదే వ్యాపారంపై ఆధారపడిన వ్యాపారులు కూడా నిరుత్సాహంగా ఉన్నారు. అపరాల వ్యాపారం కూడా ఒడిదొడులకు గురవుతోంది.

ఆశాజనకంగా లేని అపరాల వ్యాపారం

తేరాల ప్రవీణ్‌కుమార్, దాల్ మిల్ యజమాని, ఖమ్మం



అపరాల వ్యాపారం గత కొంత కాలం నుంచి ఆశాజనకంగా లేదు. జిల్లాలోని కల్లూరు, తల్లాడ, మధిరతో పాటు పలు ప్రాంతాల్లో నష్టాలకు గురైన వ్యాపారులు ప్రస్తుతం దాల్ మిల్లులను మూసి వేశారు. గత మూడేళ్ల నుంచి కూడా వ్యాపారం ఒడిదొడులకు గురవుతోంది. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ అమలు చేయటం వల్ల వ్యాపారులు కొంత ఊపిరి పోసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతులు తగ్గించి ఎగుమతులు పెంచినప్పుడే రైతులకు ధర గిట్టుబాటవుతుంది. అప్పులు దాల్ మిల్ వ్యాపారం కూడా ఆశాజనకంగా ఉంటుంది.



ఖమ్మం జిల్లాలో..

గతంలో దాల్ మిల్లులు	80
ప్రస్తుతం ఉన్న మిల్లులు	60
రోజుకు సగటున ఎగుమతి	5 లారీలు
సీజన్‌లో పప్పుల ఎగుమతి	20 లారీలు

పప్పుల ఎగుమతిలో రాష్ట్రంలో జిల్లా స్థానం: ద్వితీయ

ఖమ్మంలోని ఓ మిల్లులో కందులు

గిట్టుబాటు ధర కల్పించాలి



ప్రస్తుతం పెసలు మార్కెట్‌కు తెస్తే క్వింటా రూ.4200లు మాత్రమే ధర వచ్చింది. ఈధర వల్ల రైతుకు ఎలాంటి ప్రయోజనం లేదు. క్వింటాకు కనీసం రూ.5వేల వరకు ధర ఉంటేనే గిట్టుబాటు అవుతుంది. కూలీల ఖర్చులు బాగా పెరిగాయి. ఇటీవల కురిసిన వర్షానికి కూడా పంట దెబ్బతిన్నది. ఎంతో కష్టపడి పంట పండిస్తే తీరా మార్కెట్‌కు పెసలకు గిట్టుబాటు ధర రావటం లేదు. ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించాలి.

-జాటోతు హరి, రైతు, మరిపెడబంగ్లా

పెట్టుబడులు పెరిగాయి



గతంలో కంటే పెట్టుబడులు బాగా పెరిగాయి. అయినప్పటికీ పెసర, కందులు పండించిన రైతులకు మాత్రం ధర గిట్టుబాటు కావటం లేదు. ప్రభుత్వం అపరాల సాగును పెంచాలని ప్రచారం చేసింది. దీన్ని నమ్మి సాగు చేశాం. రైతుల పెట్టుబడికి, వ్యాపారులు చెల్లించే ధరకు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. మార్కెట్‌కు వచ్చిన తర్వాత వ్యాపారులు ధరను దారుణంగా తగ్గిస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్ధతు ధర అయినా ఇవ్వాలి.

-జాటోతు మోతీలాల్, రైతు, కుడియాతండా, మరిపెడబంగ్లా

తీవ్రంగా నష్టపోతున్న కంది రైతులు



మార్కెట్‌కు కందులు అమ్మకానికి తెస్తే క్వింటా రూ.3900లకే కొనుగోలు చేశారు. ఇంత తక్కువ ధరకు కందులు అమ్మి రైతులు బతికేదెలా. క్వింటాకు కనీసం రూ.6వేలు ఉంటేనే కొంత ప్రయోజనకరంగా ఉంటుంది. పెట్టుబడులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగాయి. పంటలకు గిట్టుబాటు ధర, కనీస మద్దతు ధర లేనప్పుడు వ్యవసాయం చేయటం చాలా కష్టంగా ఉంటుంది. పాలకులు రైతుల బాధలను పట్టించుకోవాలి.

లింగంబోయిన బుచ్చయ్య, రైతు, చింతగుర్తి

భద్రాద్రిలో భక్తుల కోలాహలం

ప్రత్యేక పూజలతో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

వసతి గదులు లభించక తీవ్ర అవస్థలు


పూజల్లో పాల్గొన్న భక్తులు


శ్రీమద్భాగవత సప్తాహంలో భాగంగా హోమం నిర్వహిస్తున్న అర్చకుడు


క్యూలైన్‌లో కిటకిటలాడిన భక్తజనం

భద్రాచలం, న్యూస్‌టుడే: వరుసగా సెలవులు రావడంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధ్యాత్మికత బాట పట్టారు. ఆదివారం రాకపోకలు పెరగడంతో వాహనాలు కిటకిటలాడాయి. హైదరాబాద్ వంటి చోట్ల నుంచి వేలాది మంది భద్రాచలం రావడంతో భద్రగిరి భక్తులతో కళకళలాడింది. ఆలయానికి చెందిన వసతి గదులు భక్తులతో నిండాయి. ఒక్క నాన్ ఏసీ గది ఇచ్చినా చాలంటు చిన్నపిల్లలతో వచ్చిన ఉద్యోగులు తానీషా కల్యాణ మండపం వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. సాధారణ సమయంలో నిరుపయోగంగా ఉండే గదులు సైతం అద్దెకు ఇచ్చినప్పటికీ అవి భక్తుల అవసరాలను తీర్చలేకపోయాయి. ఇదే అదనుగా కొన్ని ప్రయివేటు లాడ్జీలు గదుల అద్దెను అమాంతం పెంచాయి. మామూలు రోజుల్లో 24 గంటలకు ఒక గదికి రూ.1000లోపు అద్దె ఉండగా ఇప్పుడు ఇవి రూ.3 వేలకు చేరాయి. వచ్చినవారిలో ఎక్కువ మంది ఉద్యోగులు, వ్యాపారులు ఉండడంతో గది దొరికితే చాలనుకుని గదుల కోసం పోటీ పడ్డారు. ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేని విధంగా ఈ సెలవుల్లో పర్యాటకుల సందడి పెరగడంతో పాపికొండల యాత్రకు విపరీతమైన ఆదరణ వచ్చింది. ఉదయం 7 గంటలకే బోట్ షికార్ టికెట్లు అయిపోయాయి. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు సోమవారమైనా పాపికొండలు చూడాలన్న ఉద్దేశంతో ఇక్కడ ఆగిపోవడంతో ఆలయ పరిసరాలలోని వసతి సదుపాయాలకు ఎన్నడూ లేని విధంగా ఆదరణ లభించింది. మొత్తంగా భక్తులు భద్రగిరిలో పోటెత్తారు. ప్రధాన ఆలయంలో స్వామివారికి సుప్రభాతం నిర్వహించిన అర్చకులు ఆ తర్వాత అభిషేక మహోత్సవాన్ని వైభవంగా జరిపారు. బంగారు పుష్పాలతో పూజలు చేసి స్వామివారిని ఆరాధించారు. క్షేత్ర విశిష్టత తన్మయులను చేయగా నిత్య కల్యాణం కమనీయంగా సాక్షాత్కరించింది. వైదిక పెద్దలు ఈ క్రతువు గురించి వివరిస్తు మాంగళ్య ధారణ నిర్వహించి తలంబ్రాల వేడుకను జరిపారు. దర్బారు సేవ మంత్రముగ్ధులను చేసింది. శ్రీమద్భాగవత సప్తాహ పూజలు చిత్రకూట మండపంలో అంగరంగ వైభవంగా జరిగాయి. నెయ్యి సమిధలు సమర్పించి హోమం నిర్వహించి పూజలు జరిపారు. రామనామాలతో భద్రగిరి పులకించింది. నేడు ముత్తంగి రూపంలో స్వామివారి దర్శనం ఉంటుందని ప్రధానార్చకులు జగన్నాథాచార్యులు తెలిపారు. ఈ నెల 18న జరిగే శ్రావణ మాసంలోని ఆఖరి శుక్రవారం పూజల నిమిత్తం ఈవో ప్రభాకర శ్రీనివాస్ నేతృత్వంలో ఏర్పాట్లు చేస్తున్నారు.

యువతరం ఆకాంక్షలకనుగుణంగానే ‘ఐటీ హబ్’: ఎమ్మెల్యే అజయ్

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: జిల్లా యువతరం ఆకాంక్షలకనుగుణంగా ఖమ్మం నగరంలో ‘ఐటీహబ్’ నిర్మాణం చేపట్టనున్నట్లు ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది జూన్‌లో శంకుస్థాపన చేసిన ఐటీ హబ్ నిర్మాణానికి సోమవారం భూమిపూజ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మొదటిదశ పనులను రూ.10.10 కోట్లతో చేపట్టనున్నట్టు ఆయన వెల్లడించారు. మొదటిదశ పనులు తొమ్మిది నుంచి పది నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని, అనంతరం రెండో దశ పనులను సైతం వెంటనే ప్రారంభిస్తామని ఆయన పేర్కొన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఐటీహబ్ నిర్మాణాన్ని చేపడుతున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. మొదటిదశ నిర్మాణం పూర్తయిన వెంటనే ఎనిమిది కంపెనీలు తమ పనిని ప్రారంభిస్తాయని ఇప్పటికే ఆయా కంపెనీలు అంగీకారపత్రాలు ఇవ్వడం, వాటికి అవసరమైన స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అభివృద్ధి విషయంలో ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా నిలుపుతామన్నారు. సమావేశంలో కార్పొరేటర్‌లు కె.కృష్ణ, సీహెచ్.నారాయణరావు,కె.వలరాజు, కె.నీరజ, నాయకులు ప్రసాద్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్, చిత్రంలో కార్పొరేటర్లు

ప్రతిభ



ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

అంతిమ రుణదాత ఎవరు...?

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిచ్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- ☆ భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ. 5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

- ☆ 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పుర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం

బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం

సి) పటిష్ఠమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.

డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.

ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.

ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణీ చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ. 2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ☆ ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- ☆ 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- ☆ కరెన్సీ జారీకీ రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ. 200 కోట్ల మేర బంగారం, రూ. 200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ. 400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- ☆ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- ☆ పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ

బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం

సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం

డి) ఆదాయ అసమానతలు తగ్గించడం

ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం

ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం

జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు: అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- ☆ పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- ☆ గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

ఉద్యోగాలు Jobs

గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్‌లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: గెస్ట్ ఫ్యాకల్టీ/ పార్ట్ టైమ్ లెక్చరర్
- సబ్జెక్టులు: తెలుగు, ఇంగ్లిష్, హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, బయో టెక్నాలజీ, కామర్స్
- అర్హత: సంబంధిత సబ్జెక్టులో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నెట్/ సెట్, ఎంఫిల్/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ఎంపిక: అకడెమిక్ మెరిట్, డెమో/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. చివరి తేది: 18 ఆగస్టు

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 Maximum Marks: 80 Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \leq R \leq N = G \geq T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \leq E = T$; $R < Y$; $U \geq E$

2. Conclusions: I. $C > Y$ II. $U \geq Y$

3. Conclusions: I. $U \geq R$ II. $T \leq U$

(4-5):
Statements: $P \geq R = B \leq S$; $C \leq B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \leq Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Semirar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్ లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.



శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకు పైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.

ఐదు తేడాలు కనుక్కోండి





జవాబులు: చిలిపిప్రశ్న: గంగా! చెప్పగలరా: మాధవుడు
ఐదు తేడాలు కనుక్కోండి: మురళి, నెమలీక, వెన్న, కుండ, కడియం

కలలుకంటూ కూర్చుంటే పని అణువంతైనా ముందుకు సాగదు, కష్టపడితేనే పూర్తవుతుంది
- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- **దండెం రాజయ్య,** డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- **ఎం. లింగమూర్తి,** నల్లగొండ



వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA,
MUKUNDA,
HRSHIKESHA,
MADHAVA,
MURLIDHARA,
ACYUTA,
DAMODARA,
MADHUSUDAN



సమావేశంలో మాట్లాడుతున్న రామలింగేశ్వరుడు

'స్వచ్ఛ పక్వాడాలో భాగస్వాములు కండి'

కొత్తగూడెం(సింగరేణి), న్యూస్‌టుడే: సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు 16వ తేదీ నుంచి జరిగే స్వచ్ఛ పక్వాడా కార్యక్రమంలో పాల్గొనాలని, అన్ని ప్రాంతాలను శుభ్రపర్చుకోవాలని, శుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సింగరేణి మానవ వనరుల విభాగం జనరల్ మేనేజర్ ఎస్‌వీఎస్ఎస్ రామలింగేశ్వరుడు సూచించారు. సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఆదివారం ఆయన పలు విభాగాల జీఎంలతో సమావేశాన్ని నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఉదయం 11.30 నుంచి 12.30 దాకా సివిల్ డిపార్ట్‌మెంట్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు చెప్పారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాలమేరకు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. జీఎం పర్సనల్ ఆనందరావు, జీఎం(సంక్షేమం) ముజాహిద్, ఏజీఎం ఫారెస్ట్రీ వివేక్‌బాబు, డీజీఎం సివిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

15న విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో
నేత్ర వైద్య శిబిరం

కొత్తగూడెం గ్రామీణం, న్యూస్‌టుడే: వరంగల్‌కు చెందిన శరత్ లేజర్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఈ నెల 15న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం స్థానిక కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్. ఆనంద్‌కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు హెల్త్‌కార్డులతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
- ★ ఆయుష్ (ఉ. 9:30)
- ★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
- ★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
- ★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్డ్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC (TTD) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

maa **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO SIMPLY THE BEST. **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ ఫూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.

పత్తిని ప్రస్తుతం ఆశిస్తున్న తెగుళ్లు - నివారణ చర్యలు

ప్రస్తుతం పత్తిని ఆశిస్తున్న తెగుళ్లను గుర్తించి, నివారణకు చర్యలు చేపట్టడం ద్వారా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని వైరా కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ జే. హేమంత్ కుమార్, డాక్టర్ ఎస్. కిశోర్‌కుమార్ తెలిపారు.

వేరుకుళ్లు తెగులు: భూమిలో తేమ అధికంగా ఉన్నప్పుడు, వర్షం బాగా పడి ముంపునకు గురైనప్పుడు ఈ తెగులు వ్యాప్తి చెంది, లేతాకులు పసుపు రంగుకు మారి ఎండిపోతాయి. ఈ తెగులు పంట అన్ని దశల్లో ఆశిస్తుంది. అర్ధంతరంగా మొక్క పూర్తిగా ఎండిపోవటం దీని లక్షణం. ఒక్క రోజులోనే మొక్క ఎండిపోతుంది. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన మొక్కలు పొలంలో గుంపులుగా ఎండిపోతాయి. దీని నివారణకు, ముందు జాగ్రత్త చర్యగా.. వేసవి కాలంలో పొలాన్ని లోతుగా దున్నాలి. పొలంలో సేంద్రియ పదార్థాన్ని, పశువుల ఎరువును ఎక్కువగా వాడాలి. సిఫారసు మేరకు పొటాష్ ఎరువులను తప్పక వాడాలి. కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండజిమ్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. లేదా కార్బండాజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపిన ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల మొదళ్ల చుట్టూ నేలపై పోయాలి. అంతర పంటల సాగుతో కూడా తెగులు తీవ్రతను తగ్గించవచ్చు. పత్తి విత్తే సమయాన్ని మార్చి కూడా తెగుళ్ల బారి నుంచి పంటలను కాపాడుకోవచ్చు.

ఎండు తెగులు: పత్తిని ఆశించే ఎండు తెగులుకు ఫ్యుజేరియం, వర్టిసీలియం వంటి శిలీంధ్రాలు ప్రధాన కారణం. పంటను ఫ్యుజేరియం వడలు తెగులు ఆశించినప్పుడు తెగులు సోకిన మొక్కల ఆకులు వాడిపోయి మొదట ఈనెల మధ్య పసుపు రంగుకు తర్వాత ఎర్రగా మారి ఆకుల కింది నుంచి పైకి ఎండుకుంటూ రాలిపోతాయి. ఈ తెగులు పుష్పించే దశలో ఎక్కువగా కన్పిస్తుంది. కాండాన్ని చీల్చి చూస్తే లోపల నల్లని బూజుతో చారలు కన్పిస్తాయి.

ఆకుమచ్చ తెగులు: పత్తి పంటను ఆశించే తెగుళ్లలో ఆకుమచ్చ తెగులు ప్రధానమైనది.



పత్తి ఆకుపై బ్యాక్టీరియా తెగులు మచ్చలు

ఆల్టర్‌నేరియా, సెర్కోస్పోరా, హెల్మింథోస్పోరియం, శిలీంధ్రజాతులు, జాంతోమోనాస్ ఆకుముడత బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు, బ్యాక్టీరియా ఆకుమాడు తెగులు ప్రధానమైనవి.

ఆల్టర్‌నేరియా ఆకుమచ్చ తెగులు: ఆశించిన మొక్కల ఆకుల మీద గోధుమరంగు మచ్చలు వలయాకారపు సుడులుగా ఏర్పడతాయి. తెగులు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు తర్వాత దశలో కాయల మీద కూడా మచ్చలు ఏర్పడతాయి.

సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు: ఆకుల మీద ముదురు గోధుమ రంగులో గుండ్రని మచ్చలు ఏర్పడి చుట్టూ ఎరుపు రంగు కలిగి మధ్యభాగం తెల్లగా ఉంటుంది. ఈ తెగులు ఎక్కువగా ముదురు ఆకుల మీద పంట చివరి దశలో కన్పిస్తుంది.

హెల్మింథో స్పోరియం ఆకుమచ్చ తెగులు: ఈ తెగులు సోకిన ఆకుల మీద తేలికపాటి గోధుమరంగు గుండ్రని మచ్చలు ఏర్పడి, మధ్య భాగం బూడిద రంగుతో, చుట్టూ ఎర్రటి అంచులు ఏర్పడతాయి. తెగులు తీవ్రమైనప్పుడు వ్యాధి సోకిన ఆకుల మధ్యలో ఆకారం లేనటువంటి తూటాల వంటి రంధ్రాలతో రాలిపోతాయి.

ఆకుమచ్చ తెగుళ్ల అదుపు: తెగులు ఆశించిన భాగాలను పీకి నాశనం చేయాలి. లీటరు నీటికి ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా కాప్టాన్ + హెక్సాకొనజోల్ 1 గ్రా. 2-3 సార్లు 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. పొలాన్ని ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలి. తప్పనిసరిగా నత్రజని పొటాష్ ఎరువులను సిఫారసు మేరకు అందించాలి.

బ్యాక్టీరియా నల్లమచ్చ తెగులు: మొక్క వివిధ దశల్లో వివిధ రూపాల్లో కన్పిస్తుంది. ఆకులపై కోణీయాకారంలో నూనె రంగు మచ్చలు ఏర్పడి తర్వాత నల్లగా మారి మూడో దశలో ఆకుల ఆనెల ద్వారా తెగులు వ్యాపించి నల్లగా మారుతుంది. తెగులు ఉధృతంగా ఉన్నప్పుడు కొమ్మలకు కూడా వ్యాపించి కొమ్మలు నల్లగా మారతాయి. దీనినే బ్లాక్ ఆర్మ్ అని పిలుస్తారు. తెగులు ఉధృతి ఎక్కువైతే ఆకు పండి రాలిపోతుంది. తెగులు పువ్వులకు, కాయలకు సోకినప్పుడు పరిపక్వత చెందకుండానే రాలిపోతాయి.

ఈ తెగులు నివారణకు.. తెగులు సోకిన మొక్కలను, పీకి నాశనం చేయాలి. పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి. కిలో విత్తనానికి 10 గ్రా. సుడోమోనాస్ ఫ్లోరెసెన్స్‌తో విత్తనశుద్ధి చేయాలి. ఉధృతిని బట్టి 3-4 సార్లు 15 రోజుల వ్యవధిలో 10 లీ. నీటికి స్ట్రెప్టోసైక్లిన్ లేదా పోషామైసిన్ 1 గ్రా., + కాపర్ ఆక్సీక్లోరైడ్ 30 గ్రా. కలిపి పిచికారీ చేయాలి.

–న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

అయ్యో రామా.. ఇదేం ఖర్మ

దుమ్ముగూడెం, న్యూస్‌టుడే

బొమ్మ పలుకు

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల రామాలయాన్ని సందర్శించిన భక్తులకు, యాత్రికులకు ఇక్కడ చేదు అనుభవాలు ఎదురవుతున్నాయి. ఈ మొత్తం తతంగం తెల్సిన దేవాదాయశాఖ అధికారులు మాత్రం తీవ్ర నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారు. ఎంతో భక్తితన్మయత్వంతో పర్ణశాల శ్రీసీతా రామచంద్రస్వామిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు రామాలయ అధ్వాన పరిస్థితిని చూసి ముక్కుమూసుకొని మొక్కులు చెల్లించుకోవాల్సిన దుస్థితి దాపురించింది. ఇటీవల గోదావరి వరదలకు స్నాన ఘట్టాలు మొత్తం మునిగిపోయాయి ఒండ్రు మట్టి పేరుకుపోయింది. వరదలకు కొట్టుకొచ్చిన టేకు మొద్దులు, వివిధ రకాల మారుజాతి మొద్దులు స్నాన ఘట్టాలపైనే ఉన్నాయి. భక్తులు, యాత్రికులు స్నానాలు చేసే గోదావరి ఒడ్డున ఉన్న మెట్లు మురుగు కూపంలా తయారవడంతో దూరప్రాంతాల నుంచి వచ్చినవారు పుణ్యస్నానాలు చేయడం లేదు. మహిళలు దుస్తులు మార్చుకునే రేకులతో తయారు చేసిన డ్రెస్సింగ్ గదులు మరమ్మతులకు గురయ్యాయి. రేకులు ఎక్కడికక్కడే ఊడిపోయిన కారణంగా మహిళలు దుస్తులు మార్చుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. పంచవటి కుటీరం చుట్టూ వేసిన వెదురు పందిళ్లు రంధ్రాలు పడి వర్షం వస్తే తిలకించడానికి వీలు కుదరక భక్తులు, యాత్రికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విధంగా పర్ణశాల రామాలయం పరిసరాలలో కొంతకాలం నుంచి పారిశుద్ధ్యం లోపించినా పట్టించుకున్న నాథుడే కవయ్యాడు. ఏటా రామాలయానికి వివిధ దుకాణాల వేలం పాటలు, హుండీలో కట్నకానుకలు, విరాళాలు తదితర మార్గాల ద్వారా సుమారు రూ.కోటి ఆదాయం వచ్చినా అధికారులు మాత్రం పారిశుద్ధ్యం పాటించడానికి నయాపైసా ఖర్చు పెట్టడం లేదు. గోదావరి పుష్కరాల సందర్భంగా సుమారు రూ.3.40 కోట్ల వ్యయంతో నిర్మించిన శ్రీసీతారామా పుష్కర ఘాట్లు మురుగు కూపంలా తయారై భక్తులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడం లేదు. శుక్రవారం రామాలయంలో సిబ్బంది పులిహోర ప్రసాదం వండకపోవడంతో భక్తులకు, యాత్రికులకు ప్రసాదం దొరకని పరిస్థితి ఏర్పడింది. భక్తులు ఇదేమిటని ఆలయ సిబ్బందిని ప్రశ్నిస్తే వర్షం వస్తున్న కారణంగా పులిహోర వండితే మిగిలిపోతుందని ఆ ఖర్చు మొత్తం మేము భరించాల్సి వస్తుందని సమాధానం చెప్పి తప్పించుకుంటున్నారు.


స్నానఘట్టాలపైకి వరదలకు కొట్టుకొచ్చిన మొద్దులు


మురుగుకూపాన్ని తలపిస్తున్న గోదావరి వద్ద సీతారామా స్నానఘట్టాలు


భక్తులు స్నానాలు చేసే గోదావరి నది ఒడ్డు ఇలా


పంచవటి కుటీరం చుట్టూ రంధ్రాలు పడిన పందిళ్లు

పెద్దమ్మ గుడికి పోటెత్తిన భక్తులు

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: జగన్నాధపురం-కేశవాపురం గ్రామాల నడుమ కొలువై ఉన్న పెద్దమ్మ గుడి ఆదివారం భక్తులతో పోటెత్తింది. పలు జిల్లాలు, మండలాల నుంచి భక్తులు భారీ సంఖ్యంలో వచ్చి దర్శించుకున్నారు. వరుస సెలవు రోజులు కావడంతో పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకోవడానికి తరలివచ్చారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనానికి గంటల సమయం పట్టింది. కొంత మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. శ్రావణమాసం మూడో ఆదివారం కావడంతో భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి భారీగా తరలివచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు పురాణం పురుషోత్తమశాస్త్రి, అర్చకులు రవికుమార్ శర్మ, శేషుశర్మ ఉదయాన్నే పెద్దమ్మ తల్లికి సుప్రభాత సేవ, అర్చన, శ్రీచక్రార్చన, అష్టోత్తరం, హారతి పూజ, మహా నివేదన, భక్తుల గోత్రనామ పూజలు జరిపారు. డప్పువాయిద్యాల మధ్య బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు కోడి బాలశౌరి, ట్రాఫిక్ అంతరాయం లేకుండా గ్రామీణ ఠాణ పోలీసులు పర్యవేక్షించారు.

పంచలోహ విగ్రహాల బహూకరణ

పెద్దమ్మ తల్లి ఆలయ యాగశాలలో నిర్వహించే చండీ, రుద్ర హోమ పూజలకు ఉత్సవమూర్తులైన చండీమాత(కనకదుర్గ), దుర్గామల్లేశ్వరస్వామి(శివపార్వతుల) మూడు పంచలోహ విగ్రహాలను ఈవో సంకటాల శ్రీనివాస్‌కు దాతలు పైడిమర్రి కృష్ణమూర్తి, అరుణ, ఉమ, శ్రీనివాసరావు, ప్రవీణ అందజేశారు. భూపాలపల్లి కేటీపీఎస్ సీఈ మంగేశ్‌కుమార్ రూ.10వేలతో ఎల్‌ఈడీ డూమ్‌లైట్లు అందించారు. అనంతరం భక్తులు హోమ పూజల్లో పాల్గొన్నారు.


ఉత్సవమూర్తులను బహూకరించిన భక్తులు

కలిసి కలబడతాం.. ఖబడ్దార్!


శునకాన్ని ఓపట్టు పడుతున్న వానరాలు


కలిసికట్టుగా దాడికి దిగి..


వానర దాడితో పారిపోతున్న శునకం

సాధారణంగా శునకాన్ని (కుక్కను) చూస్తే వానరాలు భయపడి అక్కడి నుంచి దూరంగా పారిపోతాయి. అయితే తల్లాడలోని ఓ ఇంటి ఆవరణలోకి వచ్చిన వానరాలను తరిమేందుకు ఓ శునకం ప్రయత్నించింది.. అయితే వానరాలు రెండు ఉండటంతో ఏ మాత్రం భయపడకుండా దానిపై దాడికి దిగాయి. రెండు వానరాలూ శునకాన్ని ఓ పట్టు పట్టాయి. కలసికట్టుగా శునకంపై దాడికి దిగి గాయపరచడంతో అది అక్కడి నుంచి పరుగుతీయాల్సి వచ్చింది. ఈ దృశ్యాలను 'న్యూస్‌టుడే' తన ఛాయాగ్రాహకంలో బంధించింది. – తల్లాడ, న్యూస్‌టుడే

తెరాసవి ఓటు బ్యాంకు రాజకీయాలు: భాజపా

పాల్వంచ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే తెరాస ప్రభుత్వం పని చేస్తుందని భాజపా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. స్థానిక దమ్మపేట కూడలిలో ఆదివారం నిర్వహించిన పట్టణ, మండల కమిటీల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబరు 17న తెలంగాణ విమోచన దినాన్ని ప్రభుత్వం అధికారికంగా జరపాలని డిమాండ్ చేశారు. పాల్వంచలో ఇప్పటి వరకు రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో అర్హులైన పేద వారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కేటీపీఎస్‌లో వివాదంగా మారుతున్న విలీన ప్రక్రియ మరింత ఇబ్బందిగా మారకముందే తాత్కాలికంగా పని చేస్తున్న 1350 మంది కార్మికులను విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి యర్రం రాజుబ్రెహ్మ, పట్టణ, మండల అధ్యక్షులు రణవీర్, దుర్గారామ్‌శ్రీ, ప్రధాన కార్యదర్శులు మోహన్, వినోద్, మధు మోహన్‌రెడ్డి, రాము, అన్వేశ్, ఫణి, చందు, నరేశ్, రంజిత్, కొండలరావు, రమేశ్‌బాబు, రజిని పాల్గొన్నారు.


మాట్లాడుతున్న భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి